**విలేకరులు కావలెను**

గత 17 సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ప్రజాలక్ష్యం దిన పత్రికలో అనుభవం, ఆసక్తి కలిగినవారు ఈ క్రింది సెంటర్ల నుండి జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులుగా పనిచేయుటకు సంప్రదించండి

వరంగల్, హన్మకొండ, జనగామ మహబూబాబాద్, ములుగు, నల్గొండ, నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, మహబూబ్‌నగర్, గద్వాల, నాగర్ కర్నూల్, నారాయణ్‌పేట్ వికారాబాద్, ఖమ్మం, సూర్యపేట్, మెదక్

7330745381, 9394322782

Prajalakshyam Telugu Daily

# ప్రజాలక్ష్యం

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

సంపుటి: 16 | సంచిక: 272 | కరీంనగర్ | గురువారం 19 ఫిబ్రవరి 2026 | పేజీలు: 12 | వెల: 2.00

## క్యాతనపల్లిలో కొనసాగిన బంద్

**- బాల్క సుమన్ ఇంటి వద్ద పోలీసుల హంగామా**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల,ఫిబ్రవరి18 :క్యాతనపల్లి మున్సిపల్ కౌన్సిల్‌లో ఆడబిడ్డలపై మీద కాంగ్రెస్ దౌర్జన్యం చేయడాన్ని ఖండిస్తూ బీఆర్ఎస్, సీపీఐ ఆధ్వర్యంలో బంద్ కొనసాగుతోంది. మున్సిపాలిటీలోని వ్యాపారులు, వివిధ సంఘాలు, ప్రజలు ప్రజా తీర్పుకు మద్దతు తెలిపి బంద్‌లో పాల్గొన్నారు. బంద్ సందర్భంగా మున్సిపాలిటీలో భారీగా పోలీసులు మోహరించారు. ఏఐటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యను హౌస్ అరెస్టు చేశారు. ఇక నిన్న

11లో




# ధరణి దోపిడీపై ఉక్కుపాదం

- తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం
- అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు
- కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఫిబ్రవరి18 : తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాంతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని

11లో

# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం



- నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ...
- అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ముంబయి,ఫిబ్రవరి18 : గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తు న్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు.

11లో

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

- నగరంలో అర్హుల జాబితా తయారీ
- అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




హైదరాబాద్,ఫిబ్రవరి18 :హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల తో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది

11లో

## రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

- రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్
- రోడ్డు నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి అవసరం
- 2026-27 వార్షిక బడ్జెట్ ప్రపోజల్స్ పై ఆరా
- అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18 : రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నదని, స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బ్జడెట్ ఎస్టిమేట్స్ ఉండాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బడ్జెట్... పనుల పురోగతి..విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి చర్చించారు. రీజినల్

11లో

## మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసు

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్
- బిఆర్ఎస్ ఆందోళనతో క్యాతన్‌పల్లిలో తీవ్ర ఉద్రిక్తత



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంచిర్యాల, ఫిబ్రవరి18 : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దఎత్తున బాల్క సుమన్ ఇంట్లోకి వెళ్లిన పోలీసులు.. అరెస్ట్‌కు సహకరించాలని కోరారు. ఇందుకు మాజీ ఎమ్మెల్యే ససేమిరా అనడంతో బలవంతంగా ఆయనను అరెస్ట్ చేసి పోలీస్ వ్యాన్‌లో తరలించారు. అయితే బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసేందుకు వచ్చిన పోలీసులను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కార్యకర్తల ఆందోళనల మధ్య సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను ఆస్పత్రికి తరలించారు. దీంతో క్యాతనపల్లిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మంగళవారం ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై బీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లు రువ్వారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలపై క్యాతనపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేసేందుకు

11లో

# నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

- పటిష్టంగా చెత్తసేకరణ పనులు
- ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు చర్యలు
- అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఫిబ్రవరి18 :గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు నగర పరిశుభ్రతపై ఇప్పటి వరకు తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎస్ కు వివరించారు. సమావేశంలో పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, పరిశుభ్రతా చర్యలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలను సి.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. వివరాలన్నంటిని ఎప్పటికప్పుడు డాష్ బోర్డ్ లో పొందుపరచాలని సి.ఎస్ ఆదేశించారు. జి.హెచ్.యం.సి పరిధిలో 4500 స్వచ్ఛ ఆటోలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరిస్తున్నాయని, 2650 స్వయం సహాయక బృందాల సభ్యులు మొత్తం 18 వేల 557మంది శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్నారని జి.హెచ్.యం.సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. నగర పరిధిలో రోజు వారిగా 7800 టన్నుల మేరకు గార్బేజ్ సేకరణ జరుగుతుందని అన్నారు. మున్సిపల్ విభాగం ప్రభుత్వంలో కీలకమని,ప్రజల అవసరాలకు తగినట్లుగా బాధ్యతలు నిర్వర్తించాలని, అధికారులు విధులలో

11లో

## తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

- రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్ బృందాలు




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్/అమరావతి,ఫిబ్రవరి18 : తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోర్టుకు ఉదయం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో

11లో

## మక్తల్‌లో 20 నుంచి 24 వరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

- తెలంగాణ రాష్ట్రం గర్వపడేలా కబడ్డీ పోటీలు నిర్వహణ
- క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా ఏర్పాట్లు
- పోటీల ఏర్పాట్లపై అధికారులతో మంత్రి వాకిటి శ్రీహరి టెలికాన్ఫరెన్స్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్,ఫిబ్రవరి18 : మక్తల్‌లో సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను జాతరలా నిర్వహించాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మక్తల్‌లో ఈనెల 20 నుంచి 24 వరకు నిర్వహించే కబడ్డీ పోటీల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం కప్-2026లో భాగంగా మక్తల్ పట్టణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని, వీటిని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. కబడ్డీ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలని మంత్రి దిశానిర్ధేశర చేశారు. ఈనెల 20 నుంచి 24 వరకు కబడ్డీ పోటీలు జరుగనుండటంతో అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను అధికారులు సీరియస్‌గా తీసుకోని పనిచేయాలని ఆదేశించారు. మక్తల్ లో నిర్వహించే కబడ్డీ పోటీలు ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచేలా నిర్వహణ ఉండాలని అభిప్రాయపడ్డారు. అందుకోసం అతిథ్యం, స్టేడియం, ఇతర ఏర్పాట్లపై దృష్టి సారించాలని అధికారులకు మంత్రి వాకిటి

11లో





# విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

- యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు
- సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన
- లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం
- సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి
- దేశంలోనే మోడల్‌గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం






(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18 : రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్‌లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ పక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అధ్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీ లకు బ్జడెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ / కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అ÷–దదెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అ÷–దదెలు చెల్లిస్తుంది. ఈసారి బ్జడెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మి ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మి నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మి కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది. త్వరలోనే ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మి కార్డులను ప్రతి ఇంటింటా పండగల అందించడం జరుగుతుందనీ పోను ప్రభాకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉ ండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉ పాధ్యాయులను గుర్తించి హైదరాబాద్ నుంచి ఆ÷–లనైన్లో పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ తెలిపారు. ప్రతి మూడు నెలలకు మిస్ చార్జీలు, అద్దెలు క్లియర్ చేయడం అభినందనీయమని అడ్డూరి లక్ష్మణ్ తెలిపారు. ంక్షేమ వసతి గృహాలు, హాస్టల్లో మోడల్ కిచెన్లు ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని ఈ పక్రియను దశలవారీగా ప్రారంభించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. క్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఊజీప, ఖీఖీఖీ, హైదరాబాద్– విజయవాడ, ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు, రావిర్యాల నుంచి శ్రీశైలం వరకు రహదారుల నిర్మాణం పనులు విదశలో ఉ న్నాయన్నారు. రాష్ట్రంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి హడ్కో నుంచి రుణం తీసుకునేందుకు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రీ బ్జడెట్ సమావేశంలో సంతకం చేసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో, ప్రధానంగా హైదరాబాద్ కేంద్రంలో సంవత్సరం పొడుగునా కల్చరల్ యాక్టివిటీ కొనసాగేలా సినిమాటోగ్రఫీ శాఖలో ప్రణాళిక రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, రవాణా,రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, సివిల్ సప్లై శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సంక్షేమ శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.




# 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్




## దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి పెంచేందుకే
## తెలంగాణ రైజింగ్ 2047కు శ్రీకారం
## బయో ఏషియా 2026 ముగింపు వేడుకలో మంత్రి శ్రీధర్ బాబు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18 : తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కేవలం రెండేళ్లలోనే రూ. 73, 360 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, లక్ష ఉద్యోగాలను సృష్టించామని వివరించారు. బుధవారం హైటెక్స్‌లో 'బయో ఏషియా 2026' సదస్సులో భాగంగా 'తెలంగాణ రైజింగ్ 2047: బిల్డింగ్ ఏ వరల్డ్ క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం' పేరిట నిర్వహించిన ముగింపు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతోనే ప్రజలు, నిపుణుల భాగస్వా మ్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం చుట్టామన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించేలా లైఫ్ సైన్సెస్ రంగం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే.... తెలంగాణ నెక్స్ట్ – జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్, 1బయో ఇంక్యూబేటర్, జీనోమ్ వ్యాలీ విస్తరణ, ఫార్మా విలేజెస్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ను మరింత బలోపేతం చేసేందుకుప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల తయారీకి శ్రీకారం చుట్టామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, జాతీయ ఫార్మా ఉత్పత్తుల్లో మూడో వంతు, ఎగుమతుల్లో అయిదో వంతు వాటా తెలంగాణదే కావడం మనకు గర్వకారణమన్నారు. ఈ ఏడాది సదస్సులో సనోఫీ, ఒపెల్లా , వ్యాక్సిండో యానిమల్ హెల్త్, ట్రెడెన్స్, ఆర్ఎక్స్ ప్రొపెలలెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు ముందుకొచ్చాయన్నారు. బ్రిటన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే తదితర దేశాల నిపుణులతో లైఫ్ సైన్సెస్ రంగంలో రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లు, అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్వహించిన ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాలు తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం అయ్యేందుకు దోహదం చేస్తాయన్నారు. 'బయో ఎకానమీ' రంగంలో మూడో అతిపెద్ద శక్తిగా ఎదగడానికి భారత్‌కు ఉన్న అవకాశాలు, తెలంగాణ పాత్రపై చర్చించి... ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌తో కలిసి ప్రత్యేక చర్చా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈసారి ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులతో పాటు దేశ విదేశాల నుంచి మొత్తం 4,394 మంది ప్రతినిధులు హాజరయ్యారన్నారు. కొత్త పెట్టుబడులు, భాగస్వామ్యాల కోసం 4వేలకు పైగా అత్యున్నత స్థాయి బిజినెస్ టూ బిజినెస్ సమావేశాలకు ఈ ఏడాది సదస్సు వేదికగా నిలిచిందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగాన్ని తమ ప్రభుత్వం కేవలం వ్యాపారంగా మాత్రమే చూడటం లేదని, ఒక సామాజిక బాధ్యతగా చూస్తున్నామన్నారు. అన్ని రకాలుగా పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉన్న రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

# అట్రాసిటీ బాధితులకు ఇళ్ల పంపిణీ

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నేరాలపై మంత్రి అడ్లూరి..సమీక్ష

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



హైదరాబాద్, ఫిబ్రవరి 18 : ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు మంత్రి అడ్లూరి. లక్ష్మణ కుమార్ ఇళ్ల ను పంపిణ్ణ చేశారు. ఈ కార్యక్రమం మల్కాజ్గిరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగింది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక నేరాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధితులకు మంత్రి డబల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం బాధితులకు దళిత, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు, న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరిస్తూ వారికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం బాసటగా నిలుస్తుందని మంత్రి శ్రీ లక్ష్మణ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ బాధితులకు తగు న్యాయం చేసేలా చొరవ తీసుకోవాలని మంత్రి కోరారు. అనుకోకుండా దురదృష్టవశాత్తు కొన్ని సంఘటనలు జరిగినప్పుడు, బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని అన్నారు. కేవలం డబుల్ బెడ్ రూమ్ లతో కాకుండా సంక్షేమ శాఖ ద్వారా బాధితులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రుణాలతో పాటు ఇతర సహాయం, సబ్సిడీ పరంగా అందించేందుకు, జీవనోపాధి కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని మంత్రి ఆదేశాలు ఇచ్చారు. కనుండి బాధితులకు ఎలాంటి ఆలస్యం జరగకుండా టైం బౌండ్ ప్రోగ్రాం రూపొందించుకొని వారికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పక్కదారి పట్టకుండా బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అవమానం నష్టం జరిగిన బాధితులకు పిసిఆర్ పిఓఏ ఆక్ట్ చట్టం ప్రకారం న్యాయం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు బాధితుల పక్షాన నిరంతరం వారికి సహాయ, సహకారాలు అందిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఎస్సీ ఎస్టీలపై ఎలాంటి దాడులు గాని ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడితే, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగించి వాస్తవంగా నష్టపోయిన వారికి వీలైనంత త్వరగా న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అడ్లూరి ఆదేశించారు. దళిత, గిరిజన వర్గాలు చదువు వల్ల గొప్పగా రాణించగలుగుతారని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను నిర్మాణం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో బృహతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని మంత్రి అన్నారు. మంచి భవిష్యత్తు ఇవ్వటం మూలానే ఈ వర్గాలు ఉన్నత స్థాయికి చేరుకుంటారని మంత్రి తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి, బ్జడెట్లో నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ పిల్లలు గొప్పగా చదువుకుని రాణించగలరన్న ఆశాభావాన్ని మంత్రి వ్యక్తీకరించారు. చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్టీలకు ఎలాంటి నష్టం ఇబ్బంది కలిగిన తాను ఎల్లప్పుడూ అండగా మంత్రి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా 194 మంది ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు 30 లక్షల విలువగల ఇళ్లను మంత్రి చేతుల మీదుగా బాధపెట్లకు అందజేయడం జరిగింది. ఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాంస్కృతిక సారధి గుమ్మడి వెన్నెల, కమిషనర్ ఆఫ్ పోలీస్ మల్కాజ్గిరి అవినాష్ మహంతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ చౌదరి, ఉ ప్పల్ జోన్ డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్, మల్కాజ్గిరి జోన్ డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీధర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, ఎన్జీవో బిట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటి (గోదావరిఖని)ఫిబ్రవరి 18 : రామగుండం నగర పాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు నుహైదరాబాద్ లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 46 వ డివిజన్ అభ్యర్థి గా గెలుపొందిన స్వామి రామగుండం నగర మేయర్ ఈ నెల 16 న ప్రమాణ స్వీకారం చేశారు. మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు ఎం. డి. ముస్తఫా, గట్ల రమేష్, దూళికట్ట సతీష్, దాసరి సాంబమూర్తి,రమేష్, సతీష్, కిరణ్ నగర కాంగ్రెస్ అభ్యర్థి బొంతల రాజేష్ లుమంత్రి ని కలిశారు. రామగుండం అభివృద్ధి కి సహకరించాలని మేయర్ స్వామి శ్రీధర్ బాబు ను కోరారు. దీనికి శ్రీధర్ బాబు సానుకూలత వ్యక్త పరిచారు.



## రాష్ట్రస్థాయి క్రీడల్లో 'భవిత' విద్యార్థుల ప్రతిభ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఫిబ్రవరి 18 : పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీల్లో కరీంనగర్ జిల్లాలోని భవిత కేంద్రాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లాలోని చిగురుమామిడి, తిమ్మాపూర్, కరీంనగర్ రూరల్ భవిత కేంద్రాల్లో చదువుతున్న దివ్యాంగవిద్యార్థులు అండర్ 14, అండర్ 17 రన్నింగ్ పోటీల్లో విజయం సాధించారు. చిగురుమామిడి భవిత కేంద్రానికి చెందిన రెంటాల సాత్విక్ రెడ్డి అండర్ 14 మానసిక దివ్యాంగుల రన్నింగ్ విభాగంలో మూడో బహుమతి సాధించాడు. తిమ్మాపూర్ మండలంకు చెందిన మహమ్మద్ అమన్ ఖాన్ అండర్ 14 బధిరుల విభాగంలో రెండవ బహుమతి కైవసం చేసుకున్నాడు. కరీంనగర్ రూరల్ మండలంకు చెందిన ఏలూరి పవన్ సాయి అండర్ 14 మానసిక దివ్యాంగుల విభాగం 50 మీటర్ల పరుగు పందెంలో మూడవ బహుమతి సాధించాడు. కాగా రాష్ట్ర స్థాయి దివ్యాంగ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను, విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే అభినందించారు. ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు, ప్రోత్సాహం, సమగ్ర వేదికలు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను పోటీలకు తీసుకెళ్లిన వారిలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, ఐఈఆర్పీఎస్ రాపర్తి గణేష్, శ్రీలత, తిరుపతి, తల్లిదండ్రులున్నారు.

## బీసీల చైతన్యానికి గుర్తింపు

### - ఎమ్మెల్యే కుంభం కు కృతజ్ఞతలు
### - బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 18 : రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీసీలు గెలుపు పతాకం ఎగురవేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. బీసీ సంఘాల ఉద్యమ స్ఫూర్తితో అధిక సంఖ్యలో కౌన్సిలర్లుగా విజయం సాధించడం బీసీల సామూహిక చైతన్యానికి నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి మాట్లాడుతూ, రాష్ట్రంలో అత్యధిక శాతం బీసీలు కౌన్సిలర్లుగా గెలవడం సాధారణ విషయం కాదని బీసీల శక్తిని అధిష్టానం గుర్తించి రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని వ్యాఖ్యానించారు. భువనగిరి నియోజకవర్గంలోని భువనగిరి, పోచంపల్లి మున్సిపాలిటీల చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించడం శుభపరిణామమని, ఇది సామాజిక న్యాయానికి బలమైన సందేశమని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఈ సందర్భంగా బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. బీసీల రాజకీయ సాధికారతకు ఇది నాంది అని, భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం కల్పిం చాలని నాయకులు కోరారు.రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలలో బీసీలు ఆత్మ ధైర్యంతో బీసీ సంఘాల స్ఫూర్తి తో జనరల్ స్థానాలలో పోటీ చేసి గెలవాలని ఎంపిపి జెడ్పి చైర్మన్ లను కైవసం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గొట్టిపాముల బాబు రావు, నియోజకవర్గ అధ్యక్షుడు సాబన్ కార్ వెంకటేష్, భువనగిరి మండల అధ్యక్షుడు చిన్న మల్లేష్, శివకుమార్, పుమార్ విక్రమ్, కిషన్,చెన్నోజుల నరేంద్ర చారి,వడ్ల కొండ ఉపేంద్ర చారి, బలరాం, బ్రహ్మ చారి ప్రతాప్ చారి శ్రీధరా చారి, చక్రపాణి, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు





## కాంగ్రెస్ నాయకుడు... పొన్న శంకర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు.!

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, ఫిబ్రవరి 18 : మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమి కోసం పనిచేయడమే కారణం విలేకరుల సమావేశంలో వెల్లడించిన పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం. జార్జ్ సంగారెడ్డి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పొన్న శంకర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం.జార్జ్ బుధవారం మీడియాకు వివరించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ కు వ్యతిరేకంగా పనిచేసిన కారణంగా పొన్న శంకర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ ఛైర్మన్ షఫీ హఫీజ్, పార్టీ సీనియర్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ వ్యతిరేక కార్యకలాపాలే కారణం!**

"గతంలో ఎంఎల్ఏ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీకి పొన్న శంకర్ రెడ్డి వ్యతిరేకంగా పని చేశారు. అప్పుడే సస్పెండ్ చేసినప్పటికీ, అధిష్టానం దగ్గరకు వెళ్లి క్షమాపణలు కోరారు. దీంతో సస్పెన్షన్ ఎత్తి వేశారు. కానీ ఆయన అన్నకొడుకు12వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ టికెట్ పై పోటీ చేసిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా శంకర్? రెడ్డి పని చేశారు. పోతిరెడ్డిపల్లిలోని మూడు వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే దిశగా పనిచేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ నుంచి పొన్న శంకర్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నా"మని జార్జ్ స్పష్టం చేశారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్ పమేలా సత్పతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఫిబ్రవరి 18 : జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పలు రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాశ్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెల్లి రవీందర్, సిపిఎం పార్టీ ప్రతినిధి డి.నరేష్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక న్యాయానికి శ్రీకారం

### - భువనగిరిలో ఎమ్మెల్యే కుంభం నాయకత్వానికి ఘనాభినందన
### - బీసీలకు కీలక పదవులు 22 స్థానాలతో ఘన విజయం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 18 : భువనగిరిలో 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యువ నాయకురాలు కీర్తి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మునిసిపల్ ఎన్నికల్లో జనరల్ మహిళా చైర్మన్, జనరల్ వైస్ చైర్మన్ స్థానాల్లో బీసీలకు, ముఖ్యంగా ఎంబీసీ విశ్వబ్రాహ్మణ వర్గానికి చైర్మన్ పదవి ఇవ్వడం సామాజిక న్యాయానికి నిదర్శనమన్నారు. జనరల్ స్థానంలో ఎస్సీలకు అవకాశం కల్పించడం అభినందనీ యమన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా 22 స్థానాలు కైవసం చేసుకుని, స్వతంత్రంగా చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు దక్కించుకోవడం ఎమ్మెల్యే నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. వారి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో సల్ల కిషోర్, బట్టు మహేందర్,భూషపాక మనీష్, రాకేష్ ,కోళ్ల ప్రవీణ్ కొండమడుగు రాజు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ అమలులో స్పష్టమైన పురోగతి సాధించాలి

### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, ఫిబ్రవరి 18 : ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సమర్థవంతంగా అమలు చేసి, స్పష్టమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీసీ హాల్ నుండి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో ప్రి--ఎస్.ఐ.ఆర్ పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రం వారీగా పురోగతిని పరిశీలించిన కలెక్టర్, పనితీరులో వెనుకబడి ఉన్న ఆయా ఏఈఆర్ఓ లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 51.96 శాతం మాత్రమే ఓటర్ మ్యాపింగ్ పూర్తయిందని, ప్రత్యేకంగా అర్బన్ సెగ్మెంట్‌లో పురోగతి తక్కువగా ఉన్నందున డోర్ టు డోర్ సందర్శనల ద్వారా ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేసి, పది రోజుల్లో కనీసం 85 శాతం పురోగతి సాధించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తక్కువ పురోగతి ఉన్న బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో చర్చించి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఏఈఆర్ఓలు వారం రోజుల పాటు ప్రతిరోజూ మూడు ప్రాంతాల్లో ఆకస్మిక క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, రోజువారీ సమీక్ష చేయాలని స్పష్టం చేశారు. పనితీరు సంతృప్తికరంగా లేని బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్ మ్యాపింగ్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కొత్తగా విలీనం అయిన ప్రాంతాలు, కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్‌కు సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ముస్లింలకు అన్ని వసతులు కల్పించాలి

### - అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 18 : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున జిల్లాలోని మసీదులు, వద్ద అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ మీటింగ్ హాలులో రంజాన్ మాసం పురస్కరించుకొని శాంతి సంఘ సమావేశం జిల్లా అదనపు కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. పవిత్ర రంజాన్ మాసం ఏర్పాట్ల పై సంబంధిత శాఖలకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు.నమాజ్ వేళలో కరెంటు ఉండేలా చూడాలన్నారు.రంజాన్ మాసం లో కరెంట్, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మసీదుల వద్ద పరిశుభ్రమైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, మంచినీరు సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా ప్రార్థనా సమయాలలో విద్యుత్ ప్రసారం ఉండేలా చూడాలని ఆదేశించారు. మున్సిపాలిటీ వార్డులలో మంచినీరు సమయానికి వచ్చే లా చూడాలన్నారు. మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకునే రంజాన్ మాసం అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుం దన్నారు. మతసామరస్యానికి ప్రతీక గా జిల్లాను నిలపాలన్నారు. అడిషనల్ ఎస్పీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో, మసీదుల వద్ద అన్ని ఏర్పాటు లు చేస్తామని, రంజాన్ మాసంలో పూర్తి బందోబస్తు ఉంటుందని, సెక్యూరిటీని ఏర్పాట్లు చేస్తామని, , అందరి సహకారంతో సామరస్య వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , పోలీస్ అధికారులు,మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అనాజీపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

### - సగం సిబ్బంది డిప్యుటేషన్ ,విద్యార్థుల భవితపై మబ్బులు
### - అనాజీపురం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 18 : భువనగిరి మండలం అనాజిపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ప్రభావం చూపుతోందని సిపిఎం పార్టీ శాఖ--1 కార్యదర్శి ఎదునూరి వెంకటేశం ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం ఆరుగురు ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట ముగ్గురిని డిప్యూటేషన్ పేరిట ఇతర ప్రాంతాలకు పంపడంతో పాఠశాల అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. "ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని ఒకవైపు ప్రకటిస్తూ మరోవైపు ఉన్న ఉపాధ్యాయుల్నే తరలిస్తే బలోపేతం ఎక్కడిది అంటూ ఆయన ప్రశ్నించారు. సగం సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులకు సరైన బోధన అందడం లేదని, తరగతుల నిర్వహణలో గందరగోళం నెలకొం టోందని తెలిపారు. ఇటీవల ఎన్నికల డ్యూటీల సమయంలో ఉపాధ్యాయులు అందుబాటులో లేక అటెండర్ చేత పాఠశాల నడిపిన ఘటన ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిస్థితిని స్పష్టం చేస్తోందన్నారు. ప్రస్తుతం మిగిలిన ముగ్గురు ఉపాధ్యాయుల్లో ఎవరైనా సెలవు తీసుకుంటే పాఠశాల మూతపడే పరిస్థితి నెలకొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయిలోనే విద్య బలహీనమైతే వచ్చే సంవత్సరం కొత్త విద్యార్థులు చేరిక ఎలా పెరుగు తుందని, ప్రాథమిక పాఠశాలకు అడ్మిషన్లు లేకపోతే ఉన్నత పాఠశాలలపై కూడా ప్రభావం పడుతుందని హెచ్చరించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి డిప్యూటేషన్‌పై ఉన్న ముగ్గురు ఉపాధ్యాయులను తిరిగి అనాజిపురం పాఠశాలకు నియమిం చాలని, లేకపోతే ఉద్యమం తప్పదని సిపిఎం నేతలు స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యపై పెద్దల మాటలు కాకుండా, నేలమట్ట స్థాయిలో చర్యలు కావాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## గణిత మాస్టారైన కలెక్టర్

### - హనుమంతరావు ఆకస్మిక తనిఖీ - బోర్డుపై స్వయంగా బోధన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 18 : యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మమేకమై గణిత పాఠాన్ని బోధించారు. మొదటగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, పదవ తరగతి విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. సబ్జెక్టుల వారీగా సిలబస్ పూర్తయ్యిందా? ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా? ప్రతిరోజూ ఉదయం వేకప్ కాల్ ఇస్తున్నారా? అంటూ ఉపాధ్యాయులను ప్రశ్నించారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు గణితంలో ప్రశ్నలు అడిగి, బోర్డుపై స్వయంగా సమస్యలను పరిష్కరించి చూపించారు. పరీక్షల సమయం సమీపిస్తున్నందున ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. "పదవ తరగతి జీవితంలో కీలక దశ. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలి. వెనుకబడిన అంశాలను పునరావృతంగా చదివి స్వయంగా వ్రాసి సాధన చేయాలి" అని విద్యార్థులకు సూచించారు. బీద కుటుంబాల పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువే మార్గమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో బిసివై మెదక్ జిల్లా అధ్యక్షుడు రోహిత్ మృతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మెదక్, ఫిబ్రవరి 18 : మెదక్ జిల్లా కొల్చారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బీసీవై పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు,వ్యాపార వేత్త మెదక్ పట్టణానికి చెందిన వనపర్తి రోహిత్ గుప్తా మృతి చెందాడు.బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బుధవారం రోజు కొల్చారం వద్ద జరిగిన కారు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు.ఈసంఘటన తెలుసుకున్న కుటుంబ సభ్యులు రోదనలు అందరిని కంటతడి పెట్టాయి. రాజకీయాలలో సేవా కార్యక్రమలాలో తనకంటూ ముద్ర వుంది.వ్యాపావేత్తగా రాజకీయాలలో చూరుకుగా పాల్గొనేవారు.వనపర్తి రోహిత్ భార్య పిల్లలు కుటుంబ సభ్యులు రోదనలు అందర్నీ కలిసివేసింది.వ్యాపార వర్తక సంఘం సంతాపాన్ని ప్రకటించారు.వనపర్తి రోహిత్ అకాల మరణం చెందడంతో ఎమ్మెల్యే రోహిత్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,బట్టి జగపతి, తొడుపునూరి చంద్రపాల్ పట్టణ ప్రముఖులు ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

ప్రజాలక్ష్యం
సంపాదకీయం

## గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టు కుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచి నీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనం గా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయిం చారు. అందువల్ల పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీ రాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లా లని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయా లను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫల మైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడు తున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారం భంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశు ద్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలుగా పరిణ మించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదర గొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారు ల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగు తున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కార ణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్దతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

# స్థానిక సమస్యల పరిష్కారం... పంచాయితీ రాజ్ లక్ష్యం

## ఫిబ్రవరి 19... పంచాయితీ రాజ్ పిత బల్వంతరాయ్ మెహతా జయంతి సందర్భంగా



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామ స్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయ తీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థలవ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగు ణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయ గా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దు కున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవం బరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు.

కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగాత్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్)గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించా రు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి.

బల్వంతరాయ్ మెహతా (1900 ఫిబ్రవరి 19–1965 సెప్టెంబరు 19) స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త, పంచాయితీ రాజ్ నూతన వ్యవస్థ మార్గదర్శకుడు. ఆయన బర్డోలి సత్యాగ్రహ భాగస్వామి. గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. స్వయం పాలన కోసం ప్రజల పోరాటం ఆయన జీవితా శయం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంబంధంగా... "బల్వంతరాయ్ మెహతా కమిటీ" సిఫార్సులు దేశంలో అమలు పరచబడి, ప్రాచుర్యం పొందిన పంచాయితీ రాజ్ అనే విప్లవాత్మక కార్యక్రమంతో మెహతా గుర్తింపు పొందాడు.

స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు.

1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కార్యక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది.

బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీయాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయాభివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి.

భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి



జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు.

బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి. 1) జిల్లా స్థాయిలో – జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో – పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి

**వ్యాసకర్త : సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.**

# యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 18 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడం తోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో బుధవారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలి పూజల్లో కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో భాస్కర్‌శర్మ,ప్రధాన అర్చకులుకాండూరి వెంకటాచార్యులు, ఆలయఅధికారులు,అర్చకులుపాల్గొన్నారు. లక్ష్మీనరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం,28నఅష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు.ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారురద్దుచేశారు.బ్రహ్మోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి.బుధవారం18న స్వస్తి వాచనం,విష్వక్సేన ఆరాధన,సాయంత్రం మత్స్యగ్రహణం, అంకురార్పణ ఉంటుంది. 19న ఉదయం 11 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం భేరి పూజ చేపడతారు. ఫిబ్రవరి 20 న ఉదయం మత్స్యావతార అలంకారం, సాయంత్రం శేష వాహన సేవ వేదపారాయణములు. రాత్రి 7 గంటలకు శేష వాహన సేవ, 21 న ఉదయం వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి హంసవాహన సేవ,22న శ్రీ కృష్ణాలంకారసేవ,రాత్రి పొన్న వాహనసేవ చేపడతారు.23 న ఉదయం గోవర్ధన గిరి ధారి, సాయంత్రం సింహ వాహన సేవ ఉంటుంది. 24న జగన్మోహినీ అలంకార సేవ, అశ్వ వాహనం పై రాత్రి ఎదుర్కోలు వేడుక చేస్తారు. 25న రాత్రి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, 26న రాత్రి 8 గంటలకు దివ్వవిమాన రథోత్సవం,27 న స్వామి వారి చక్రతీర్థ స్నానం. ఫిబ్రవరి 28 న గర్భాలయంలోని మూలవరులకు నిర్వహించే సహస్ర ఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకున్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్

**- సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయం**
**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, పిబ్రవరి, 18 : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలను బుధవారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం గ్రామ శివారులోని సేవా లాల్ బంజారా భవన్ లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల ఉన్న తాండాల నుండి గిరిజనులు హాజరు కాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో వేడుకలకు హాజరయ్యారు. ముందుగా సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాబోగ్ (హోమం) ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, పాల్గొన్నారు.లంబాడి పూజారులు రాజ్ పవార్, బిక్ష్యా నాయక్ తో కలిసి సాంప్రదాయ బద్దంగా హోమంలో నెయ్యి, కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు. జిల్లాలోని సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ధన ధాన్యాలతో వర్ధిల్లె విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు. అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శప్రాయుడని, జీవ హింస చేయరాదని, అబద్ధం మాట్లాడవద్దు, దొంగతనాలు చేయవద్దు, మాంసాహారం చేయవద్దని బోధించారని గుర్తు చేశారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయంమని చెప్పారు. శాసన సభ్యులు మేఘా రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ 287వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం



అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. వనపర్తి నియోజకవర్గానికి రూ.2.68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దౌర్జన్యానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడని అన్నారు. దొంగతనాలు చేయొద్దు, మాంసాహారం తినొద్దు అని బోధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్, గిరిజన అభివృద్ధి అధికారి అధికారులు, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మిడిదొడ్డి మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గిరిజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.




# దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

**- తరచూ వారితో సమావేశం అవుతున్నారు**
**- విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది**
**- కేంద్రమంత్రి కిరణ్ రిజజు సంచలన వ్యాఖ్యలు**

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని, జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభలో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# పెబ్బేరు ప్రజల కృషి ఎనలేనిది..!!

**- మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన పెబ్బేరు ఓటర్లు**

**- కొలువుదీరిన కొత్త పాలకవర్గం పాదరదర్శకంగా పాలన అందించాలని సూచన**

**- రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్, వనపర్తి కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, ఫిబ్రవరి, 18 : పెబ్బేరు మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌తో నూతన పాలకవర్గం ఇటీవల కొలువు తీరింది. బుధవారం నూతన పాలకవర్గం, చైర్మన్, వైస్ చైర్మన్ లు పెబ్బేరు మున్సిపాలిటీలో బాధ్యతలు చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి శివసేన రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, కొత్తగా ఎన్నికైన పాలకవర్గాన్ని ఆత్మీయంగా పలకరిస్తూ.. శాలువా పూల బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పెబ్బేరులో మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శివ సేన రెడ్డి మాట్లాడుతూ... మొన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డుల్లో 7 గురు కౌన్సిలర్ సభ్యులు గెలిచారని, పెబ్బేరు ప్రజల దీవెనలు ఎనలేనివని అన్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ నూతన పాలకవర్గం పాదరదర్శకంగా పాలన అందించాలని సూచించారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత, పెబ్బేరు ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా, కృషి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, శివసేనరెడ్డి లు ఉన్నామని భరోసా కల్పించారు. తెలంగాణలో మున్సిపాలిటీ ఎన్నికల్లో దాదాపుగా 95% కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ పీఠాలను కైవసం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. వనపర్తి జిల్లా లో ఐదు మున్సిపాలిటీల్లో గెలిచిన శుభ సందర్భంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వనపర్తి జిల్లాలో ఉన్న మున్సిపాలిటీల అభివృద్ధి అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.






# సర్పంచుల శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, ఫిబ్రవరి 18 : తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆద్వర్యంలో జగిత్యాల న్యాక్ కేంద్రంలో బుధవారం జగిత్యాల నియోజకవర్గ సర్పంచుల ఓరియంటేషన్ 05 రోజుల శిక్షణ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ హాజరై సర్పంచులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నిరంతరం నేర్చుకోవడం, శిక్షణతోనే మానవ పురోగతి పురోగతి సాధ్యం అని అన్నారు. సర్పంచులు నేటి సమాజంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో చొరవ తీసుకోవాలన్నారు. వేసవిలో తాగు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నేడు ప్రపంచంలో గ్రామాల్లో ప్రధాన సమస్య ప్లాస్టిక్ అని, ప్లాస్టిక్ నివారణకు తమ వంతుగా కృషి చేయాలన్నారు. ప్రజలను చైతన్య వంతులుగా చేయాలని సూచించారు. డంపింగ్ యార్డును ఉపయోగించి తడి, పొడి చెత్తతో ఎరువుల తయారీ విధానం చేపట్టాలన్నారు. కరెంట్, వాటర్ లైన్ గ్రామ పంచాయతీ సిబ్బందికి సాంకేతిక శిక్షణ ఎలక్ట్రికల్ పంబ్లింగ్ సర్టిఫికెట్ లు వచ్చేలా నాక్ లో శిక్షణ అందించాలన్నారు. గ్రామాల్లో కొన్ని ప్రధాన సమస్యలకు శాశ్వత పరిష్కారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని అప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తుంది అన్నారు. గ్రామాలకు మంజూరైన మహిళా సంఘం భవనం గోదాంలు నిర్మాణంలో త్వరితగతిన పురోగతి చేపట్టాలన్నారు. ఈజీఎస్ పేరు మార్పు చేసి నిబంధనలు కఠినం చేయటం వల్ల ఉపాధి కూలీలకు, గ్రామాలకు నష్టం కలుగుతుందన్నారు. మనం చెల్లించే జీఎస్టీలో 40 శాతం మాత్రమే కేంద్రం నుండి నిధులు వస్తున్నాయని, వీబీ జీ రామ్ జీ నూతన నిబంధనల వల్ల రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇది రాజకీయ వేదిక కాకున్నా సర్పంచులకు అవగాహన ఉండాల్సిన విషయం అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నా సహకారం ఉంటుందని, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం కూడా తీసుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపివో మదన్ మోహన్, న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్, ఎంపీడీవో చిరంజీవి, సర్పంచుల ఫోరమ్ జిల్లా మండల అధ్యక్షులు గంగారెడ్డి, కట్ట రాజేందర్, ఎంపీడీవోలు, సర్పంచులు పాల్గొన్నారు.

# దళిత కార్మికురాలిననే వివక్ష అధికారులపై చర్యలేవి? : జనగామ స్వప్న



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, ఫిబ్రవరి 18 : దళిత కార్మికురాలిననే వివక్షతోనే తనపై అన్యాయంగా డిప్యూటేషన్ వేటు వేసినట్లు సింగరేణి ఆర్జీ-1 ఏరియా వన్ ఇంక్లైన్ కార్మికురాలు జనగామ స్వప్న ఆరోపించారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆర్జీ-1 యాజమాన్యం, వన్ ఇంక్లైన్ అధికారులపై తీవ్ర విమర్శలు చేసారు. ఎస్సీ, ఎస్టీ కేసులో రాజీ పడాలని ఒత్తిడి తెచ్చి, కావాలనే తన డిప్యూటేషన్ లెటర్ ను నోటీసు బోర్డుపై ఉద్దేశపూర్వకంగా ప్రదర్శించి అవమానించారని ఆరోపించారు. దళిత కార్మికురాలిననే వివక్షతోనే, పైశాచిక ఆనందంతోనే తన పేరు నోటీసు బోర్డుపై పెట్టారని ఆమె విమర్శించారు. ఈ నెల 9న గనిలో జరిగిన ప్రమాదంపై సంబంధిత హెడ్ ఓవర్ మేన్, అగ్రవర్ణ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. దాదాపు ఐదు గంటల పాటు ఉత్పత్తి నిలిపివేసి, విధులను బహిష్కరించి, ధర్నా చేసిన వారిపై కూడా చర్యలు లేవని, కానీ ఒక దళిత కార్మికురాలైన తనపై మాత్రమే డిప్యూటేషన్ వేటు వేసారని వాపోయారు. 2017లో మహిళా కార్మికుల సమస్యలను పెద్దది చేసి సింగరేణిలో మహిళలను ఉంచొద్దని యూనియన్లు ఆందోళనలు చేపట్టిన సందర్భాన్ని ఆమె ప్రస్తావించారు. అప్పట్లో మహిళల ఉద్యోగాలు తొలగించారని, ఇప్పుడు కూడా రాజకీయ ప్రోద్బలంతో మరోసారి మహిళా కార్మికులపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 11 ఇంక్లైన్‌లో కార్మికులు ప్రశాంతంగా లంచ్ చేసే సౌకర్యాలు కూడా లేవని, అటువంటి సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. ఆర్జీ-1లో కొంతమంది అధికారులు 15 సంవత్సరాలుగా ఒకే చోట కొనసాగుతూ కార్మికులను బెదిరిస్తూ, రక్షణను విస్మరిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రశ్నించే గొంతులను, ముఖ్యంగా దళిత నాయకులను లక్ష్యంగా చేసుకుని డిప్యూటేషన్ చర్యలు తీసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. తాను రెండు ఫిర్యాదులు సింగరేణి యాజమాన్యానికి అందజేసి పది రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. హెడ్ ఓవర్ మేన్‌తో పాటు సుమారు 30 మంది ఉద్యోగులపై ఏం చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. తగిన న్యాయం జరిగే వరకు తన పోరాటం ఆగదని, కార్మికులు, ప్రజలు తనకు మద్దతు ఇవ్వాలని జనగామ స్వప్న కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో భారతి, కనకదుర్గ, లక్ష్మి, శాంత, మల్లీశ్వరి, స్పందన తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**ఎన్‌హెచ్‌ఆర్‌సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రంగారెడ్డి, ఫిబ్రవరి 18 : కుష్టి వ్యాధి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని రోగులకు మెరుగైన వైద్యం అందించటమే మన ముందున్న లక్ష్యమని ఎన్‌హెచ్‌ఆర్‌సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్ తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం రంగారెడ్డి జిల్లాకు విచ్చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనమునకు చేరుకున్న ఎన్‌హెచ్‌ఆర్‌సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్‌కు అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.లలితా దేవి, అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, డా. పాపారావు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఎన్ హెచ్ ఆర్ సి లెప్రసీ స్పెషల్ మానిటర్ ప్రదీప్తా కుమార్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. కుష్టు వ్యాధి నియంత్రణ చర్యలు అమలు, అలాగే వ్యాధి బారిన పడిన వ్యక్తుల మానవ హక్కుల పరిరక్షణ అంశాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పదీప్తా కుమార్ నాయక్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి బారిన పడిన వ్యక్తుల హక్కులు, గౌరవం అలాగే సామాజిక సమానత్వాన్ని రక్షించడం ఎన్‌హెచ్‌ఆర్‌సి యొక్క ముఖ్య బాధ్యతని అన్నారు. కుష్టు వ్యాధి అనేది ప్రాచీనకాలం నుండి వస్తున్న వ్యాధి అని ఇది పూర్తిగా నయం చేయగలిగిన వ్యాధి అని, సమయానికి మెరుగైన ఔషధ చికిత్స (వీణు) అందిస్తే పూర్తిస్థాయిలో నివారణ సాధ్యమని తెలిపారు. అయితే ఆలస్యంగా గుర్తించబడితే శాశ్వత వికలాంగతకు దారితీయవచ్చని అన్నారు. కుష్టు వ్యాధిని కేవలం వైద్య సమస్యగా కాకుండా, అపోహలు, సామాజిక వివక్షతో



ముడిపడిన సామాజిక సమస్యగా కూడా పరిగణించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపు, తొందరగా గుర్తింపు, ఆరోగ్య సేవలకు సులభ ప్రాప్తి, సామాజిక భద్రతా పథకాలు అలాగే విభాగాల మధ్య సమన్వయంతో హక్కుల ఆధారిత సమగ్ర దృక్పథం అవలంబించాలని అన్నారు. అలాగే జిల్లాలో వివిధ శాఖల ద్వారా లెప్రసీ బాధితులకు అందుతున్న వసతులపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి జిల్లాలో కుష్ఠ నియంత్రణ కార్యక్రమంకు సంబందించిన వివరాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. తరువాత జిల్లా కుష్ఠ వ్యాధి గ్రస్తుల వివరాలు వారికి అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలు, మానవ హక్కుల ప్రతినిధి, డా. నాయక్, శాఖల వారీగా సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే, కుష్ఠ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవుతుందని, కుష్ఠ వ్యాధిగ్రస్థులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందేలా, అందరు అధికారులు మానవత్వంతో పని చేయాలని సూచించారు. కుష్ఠ వ్యాధి కార్యక్రమం జాయింట్ డైరెక్టర్, డా. జాన్ బాబు కుష్ఠ వ్యాధి వ్యాప్తి జరిగే విధానం, లక్షణాలు, చికిత్స, కుష్ఠ వ్యాధి నియంత్రణ లో అందరి పాత్రను పూర్తిగా విశదీకరించారు. చివరగా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పాపారావు గారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, జిల్లా ప్రాజెక్ట్ అధికారి, డా. అంబికా, ఇబ్రహీంపట్నం ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. లక్ష్మి ప్రసన్న, జిల్లా పారా మెడికల్ అధికారి, శ్రీమతి సులోచన, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన సేవలందించాలి

**నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్ సిటి (గోదావరిఖని), ఫిబ్రవరి 18: కార్పొరేటర్ల సమన్వయంతో డివిజన్ లో ప్రజలకు మరింత మెరుగైన మునిసిపల్ సేవలు అందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ వార్డు అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్పొరేటర్లు దృష్టికి తెచ్చిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్థిక సంవత్సరం



ముగియడానికి మరి కొద్ది రోజులే గడువు ఉన్నందున ఆస్తి పన్ను, నల్లా బిల్లు, ట్రేడ్ లైసెన్స్ రుసుం బకాయల వసూళ్ల లో వేగం పెంచాలని అన్నారు. అమృతమ్ యాప్ లో వివరాల నమోదు, ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, మెప్మా ఎస్‌ఎల్‌ఎఫ్ ల ఎన్నికలు సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి రామన్, సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శాంతి స్వరూప్, షాభాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**- హనుమాన్ నగర్ పట్టణ అధ్యక్షుడుగా**

**- కోలుగూరి సాయి కుమార్ నియామకం**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



కోల్ సిటి (గోదావరిఖని), ఫిబ్రవరి 18 : బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హనుమాన్ నగర్ పట్టణ కమిటి అధ్యక్షులుగా కోలుగూరి సాయి కుమార్ (చింటూ) ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు .పార్టీ విస్తరణ కు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా హనుమాన్ నగర్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు చింటూ మాట్లాడు తూ తనపై విశ్వాసం ఉంచి అధ్యక్షునిగా నియమించిన మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బి ఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురలీధర్ రావు, గోపు అయులయ్య యాదవ్, పర్లపల్లి రవి, కిరన్ జీ తదితరులు పాల్గొన్నారు



# టేక్మాల్ మండలంలో అక్రమ కలప రవాణా

**చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేక్మాల్ ఫిబ్రవరి 18 : టేక్మాల్ మండలంలోని పలు గ్రామాలలో అక్రమ కలప రవాణా వ్యాపారం అడ్డగోలుగా అధికారుల నిర్లక్ష్యంతో జోరుగా కలప రవాణా సాగుతుంది. మండలంలోని బర్దిపూర్, కుసంగి, కమ్మరి కత్తా, బోడగట్టు, దన్నారం, వెంకటాపూర్, అచ్చన్నపల్లి, పాల్వంచ, కోరంపల్లి, గ్రామాలలో కలప రవాణా పెద్ద ఎత్తున జోరుగా సాగుతుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటాలని చెప్తుంటే మరోపక్క ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల పెద్ద పెద్ద వృక్షాలు నేలమట్టం చేస్తూ అక్రమ కలప రవాణా చేస్తున్నారు ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమ కలప రవాణా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాల్టా చట్టం ప్రకారం ఒక చెట్టు నరకాలంటే 10 మొక్కలు నాటాలని చట్టం చెబుతున్నప్పటికీ అధికారుల కుమ్మక్కుతో పెద్దపెద్ద వృక్షాలు నేలమట్టం చేస్తూ అక్రమ కల్ప రవాణ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం నాలుగు చెట్లకు మాత్రమే ఆన్లైన్లో రుసుము కడుతూ దాదాపుగా 25 నుండి 30 చెట్లు నరుకుతూ డీసీఎంలో దర్జాగా నింపుకొని చేసుకొని వెళుతున్నారు. ఇదేమిటి అని వ్యాపారులను స్థానికులు ప్రశ్నించగా ఫారెస్ట్ అధికారుల మామూలు ఇచ్చి నడిపిస్తున్నామని బదిలిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చెట్లు నరుకుతున్న వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జగిత్యాల, ఫిబ్రవరి 18 : మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించిన జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు జిల్లా యంత్రంగానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనకు అవకాశం కల్పించి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తదితరులకు నందయ్య కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో సహకరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో ప్రధాన పాత్ర వహించి నియోజకవర్గంలోని మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంలో భాగస్వామ్యమైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని జగిత్యాల, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జగిత్యాల జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల అభివృద్ధికి పాటుపడతారని ఆకాంక్షిస్తున్నట్లు నందయ్య తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో సొంత నాయకులే బెదిరింపులకు పాల్పడ్డారు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18: ఆసిఫాబాద్ 13వ కౌన్సిలర్ గుండా శ్యామ్ భార్య స్నేహలతకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ టికెట్ కేటాయించినప్పటి నుండి, సొంత పార్టీలోని ముఖ్య నాయకులు వారిపై తీవ్ర స్థాయిలో బెదిరింపులకు అవమానాలకు పాల్పడ్డారనీ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన కౌన్సిలర్ గుండా స్నేహ భర్త గుండా శ్యామ్ మాట్లాడిన వీడియో బుధవారం సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టింది. ఆ వీడియోలో తనకు ఎదురైన వేధింపులను, పార్టీ పెద్దల అహంకారపూరిత వైఖరిని వారి బెదిరింపులకు సంబంధించిన ఫోన్ కాల్ రికార్డింగ్‌లను శ్యామ్ ఒక వీడియో ద్వారా బహిర్గతం చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ నాయకత్వంపై అసంతృప్తితో ఆయన ఆ పార్టీకి దూరం జరిగి, మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల్లో ఆయన భార్య స్నేహ బారాస పార్టీకి మద్దతు ప్రకటించారు. గుండా శ్యామ్ తీసుకున్న ఈ నిర్ణయం స్థానిక రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేయడంతో, చివరకు మున్సిపల్ పీఠాన్ని బారాస కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీలో ఆయనకు మొదటినుండి జరిగిన అవమానాలు, బెదిరింపులకు సంబంధించిన వీడియోను విడుదల చేయడంతో సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతుంది.

# మాదకద్రవ్యాల నిర్మూలన సమిష్టి బాధ్యత




## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఫిబ్రవరి 18 : మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అధికారులతో పాటు ఉపాధ్యాయులు, యువత, తల్లిదండ్రులు సమిష్టిగా మత్తు పదార్థాల నిర్మూలనకు సహకరించాలని కోరారు. జిల్లాస్థాయి నార్కో కో ఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలనిస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లో అమ్మకాలను పరిశీలించాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. వైద్యుల చీటీ లేకుండా మత్తు కలిగించే మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. జిల్లాలో అనుమానిత ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, అమ్మకం తదితర అంశాల్లో జనవరి 2025 నుండి జిల్లాలో ఇప్పటివరకు 37 కేసులు నమోదు చేశామని అన్నారు. 87 మంది నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. జిల్లాలో 42 కిలోల 225 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే డ్రగ్స్ డిఅడిక్షన్ కిట్ల ద్వారా తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని పేర్కొన్నారు. డ్రగ్స్ అమ్మకాలు, వినియోగం, రవాణా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయండి

- మార్చి 31 వరకు నిర్మాణ పనులన్నీ పూర్తి చేయండి
- ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించండి
- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్
- ఇండ్ల ప్రోగ్రెస్ పై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి కితాబు
- కలెక్టర్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఫిబ్రవరి 18 : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి దశలో ప్రారంభించిన పనులన్నింటినీ మార్చి 31 లోగా పూర్తిచేసుకునేలా చూడాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్ధిదారులు సంబురంగా గృహప్రవేశాలు జరుపుకునేలా ఇండ్లను రెడీ చేసి ఇవ్వాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూరు, కోతి రాంపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో ఎండి గౌతం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పర్యవేక్షించారు. ఇండ్ల నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. లబ్ధిదారులతో ఎండి స్వయంగా మాట్లాడారు. ఇంటి నిర్మాణ పనులకు ఎంత ఖర్చయింది? ఎలా పనులు చేయిస్తున్నారు? ఇసుక, ఇటుక, కంకరకు ఎంత ధర చెల్లిస్తున్నారు? బిల్లులు సకాలంలో వస్తున్నాయా! నిర్మాణ పనుల్లో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా!.. ఇప్పటివరకు పనులకు ఎంత ఖర్చు చేశారు? పనులను ఏ విధంగా చేస్తున్నారు అని సమగ్రంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అన్ని వివరాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయడంతో హ్యాపీగా ఫీల్ అవుతున్నామని వారు ఎండికి వివరించారు. సొంతింటి కల నెరవేరుతున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎండి గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ పెండింగ్ లో పెట్టవద్దని, పనులు మరింత వేగవంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మొదటి దశలో ప్రారంభించిన ఇండ్ల తుది పనులు మార్చి 31 వరకు పూర్తి కావాల్సిందేనని పేర్కొన్నారు. పనులకు సంబంధించి ఎక్కడా జాప్యం జరగవద్దని అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా ఇసుక, ఇటుక, సిమెంటు కొంత చౌక ధరల్లో లభించేలా అధికారులు డీలర్లు నిర్వాహకులతో మాట్లాడాలని ఆదేశించారు. కొంత ధర తగ్గడం వల్ల లబ్ధిదారులకు చేయూతనందించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. దగ్గర్లో ఉన్న ఇసుక క్వారీల నుంచి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక సరఫరా చేసేలా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రోగ్రెస్ చాలా బాగుందని, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అధికారులను అభినందించారు. బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు వారానికి ఒకసారి బిల్లులు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో ఎండి గౌతమ్ సమావేశమయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమాల్లో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, తిమ్మాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డితో పాటు హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యాన్ని చిదిమేస్తే చట్టం ఊరుకోదు




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఫిబ్రవరి 18 : బాలల హక్కులకు భంగం కలిగిస్తే చట్టం తన ఉక్కుపాదాన్ని మోపుతుందని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధులు హెచ్చరించారు. మానకొండూరులోని పీఎంశ్రీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు జరిగిన ఈ సదస్సులో న్యాయవాదులు మాట్లాడుతూ బాల్య వివాహాలు ఆడపిల్లల భవిష్యత్తును అంధకారం చేస్తున్నాయని పేర్కొన్నారు. 2006 బాల్య వివాహ నిషేధ చట్టం, 'పోక్సో' చట్టం ద్వారా బాలలపై జరిగే అకృత్యాలకు కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల ముప్పుపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని గుర్తు చేశారు. సభలో న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, ఏ.కిరణ్ కుమార్, యస్.వి.ఆర్. కృష్ణ, బలుసుల శాంతి కుమార్, తిరుమణి అశ్విని, కొత్తకొండ శంకర్, దుంపేటి శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు దీపారాణి, రమేష్, శ్రీనివాస్, విద్యార్థులు హాజరయ్యారు.





# 12 వార్డులో యువ "కిశోర"ం

- ఎస్ఆర్కే ఆశీర్వాదంతో విజయ దుందుభి - 12వ వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతా
- కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి వెల్లడి - శ్రీకాంత్ అన్న రుణం తీర్చుకుంటా... అభివృద్ధి ఫలాలు అందిస్తా...

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పటాన్చెరు పిబ్రవరి 18 : ఇస్నాపూర్ మున్సిపాలిటీ 12వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మచ్చ కిషోర్ రెడ్డి గెలుపు అనంతరం గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీతో వార్డు పరిధిలోని గల్లీ గల్లీ గులాబీ వర్ణంతో నిండిపోయింది. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా, కిషోర్ రెడ్డి తన మద్దతుదారులు అలాగే వార్డు ప్రజలతో కలిసి భారీ కృతజ్ఞతా ర్యాలీని నిర్వహిస్తు సంతోషాన్ని పంచుకున్నారు. అలాగే వార్డు ప్రజలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగా మచ్చ కిషోర్ రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ తనను ఆశీర్వదించి గెలిపించిన ప్రతి ఓటరుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. మచ్చ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. "నాపై నమ్మకం ఉంచి, 12వ వార్డు బాధ్యతలను అప్పగించిన ప్రతి ఒక్కరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. ఈ విజయం నా ఒక్కడిది కాదు, ఇది వార్డు ప్రజలందరి విజయం" అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

### ఎస్.ఆర్.కె యువసేన కృషి వెలకట్టలేనిది

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన అనంతరం కిషోర్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ విజయం తన వ్యక్తిగత విజయం కాదని, నిరంతరం శ్రమించిన తన బృందం 'ఎస్.ఆర్.కె యువసేన' విజయమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి ఫలితాలు వచ్చే వరకు ప్రతి క్షణం వెన్నంటే ఉండి, అహర్నిశలు శ్రమించిన ఎస్.ఆర్.కె యువసేన సభ్యులకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నా గెలుపులో ఎస్.ఆర్.కె యువసేన సభ్యులు పోషించిన పాత్ర అత్యంత కీలకం. క్షేత్రస్థాయిలో వారు పడ్డ కష్టం, చూపిన నిబద్ధత వల్లే ఈ విజయం సాధ్యమైంది, అని కిషోర్ రెడ్డి కొనియాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తన భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా నిరుద్యోగ సమస్య, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి ధ్యేయం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిధుల వినియోగం ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసాను పారదర్శకంగా, కేవలం వార్డు అభివృద్ధి పనులకే వినియోగిస్తానని స్పష్టం చేశారు. అందుబాటులో సేవకుడు ప్రజలకు ఏ అవసరం వచ్చినా, ఏ కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని కిషోర్ రెడ్డి వెల్లడించారు. ప్రజల ఆశీస్సులు, ఎస్.ఆర్.కె యువసేన కార్యకర్తల అండదండలతో త్వరలోనే వార్డు రూపురేఖలు మారుస్తాను అని కిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

- బాల్క సుమన్ అరెస్ట్ అక్రమం
- మంత్రి వివేక్ ను భర్తరఫ్ చేయాలి
- టీబీజీకేస్ నాయకుల డిమాండ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, ఫిబ్రవరి 18 : మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ అక్రమమని, ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని టీబిజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య హెచ్చరించారు. బుధవారం స్థానిక టీబిజీకేస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ అనుచరులు, కాంగ్రెస్ గుండాలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులపై దాడి చేసిన తీరు గర్హనీయమన్నారు. వారి తీరు చట్ట సభలను అగౌరవపరిచే విధంగా ఉందని విమర్శించారు. బిఆర్ఎస్ కు 14మంది సభ్యుల మద్దతు ఉన్నప్పటికి, కేవలం ఏడుగురు సభ్యుల మద్దతు ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రి వివేక్, ఆయన కుమారుడు వంశీ పోలీసులను అడ్డుపెట్టుకొని మున్సిపల్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేస్తూ, వారు ప్రవర్తించిన తీరు అప్రజాస్వామికంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యులను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించడం, సభ్యుల ప్రమాణస్వీకారం సందర్భంగా మహిళా సభ్యులతో అసభ్యంగా ప్రవర్తించడం అత్యంత బాధాకరమని అన్నారు. సంబంధిత మంత్రి వివేక్ పై గవర్నర్ వెంటనే చర్యలు తీసుకుని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అప్రజాస్వామికంగా అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన డిమాండ్ చేశారు. ఆర్జీ-1 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మీడియా సమావేశంలో కేంద్ర నాయకులు చెల్పూరి సతీష్, జాహెద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, దూట శేషగిరి, మొదుంపల్లి రాజేశం, ఉప్పులేటి తిరుపతి, కొండ్ర అంజయ్య, పల్లె సురేందర్, దిడ్డి లక్ష్మణ్, అడ్డగట్ల గోపి, కొయ్యడ మల్లేష్, నూతి రాజ్ కుమార్, మచ్చ దేవేందర్, కళాధర్ రెడ్డి, భాస్కర్, మల్లారెడ్డి, కొప్పుల శ్రీనివాస్, ఎండి మజార్ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కరీంనగర్, ఫిబ్రవరి 18 : జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ సమావేశానికి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నదులపై చెక్ డ్యాములు నిర్మించినచోట భద్రత దృష్ట్యా డ్యాముకు ఎగువన, దిగువన 300 మీటర్ల వరకు ఇసుక తోడడం నిషేధమని, అధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా పరిధిలోని నదీ ప్రవాహాలకు సంబంధించి సరిహద్దులను పక్కాగా గుర్తించాలని, రికార్డు చేయాలని సూచించారు. ఇరిగేషన్, రెవిన్యూ, ఆర్డబ్ల్యూఎస్, టిజిఎండిసి, పోలీస్ అధికారులు సమన్వయంతో ఇసుక రీచ్ లను తనిఖీ చేయాలని అన్నారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ పోర్టల్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపు పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రౌండ్ వాటర్ డిడి శ్యాంప్రసాద్ నాయక్, డిపిఓ జగదీశ్వర్, జిల్లా జియాలజిస్ట్ ప్రసన్న, డిఈఈ రాజేందర్, డిప్యూటీ డిఈ వేణుగోపాల్, మైండ్స్ ఏడి రాఘవరెడ్డి, టీజీఎండిసి పిడి శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ రవి, ఆర్ఓ కనుక జ్యోతి పాల్గొన్నారు.



# ఘనంగా ముత్యాలమ్మ పోచమ్మ దేవత మూర్తులకు బోనాలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

టేక్మాల్, ఫిబ్రవరి 18: మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం పరిదిలోని గొల్లగూడెం గ్రామంలో ముత్యాలమ్మ, పోచమ్మ దేవాలయంలో 4వ వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా మహోత్సవం కార్యక్రమంలో భాగంగ బుధవారం బోనాల పండుగ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న మహిళామూర్తులు గ్రామ దేవతలకు మట్టికుండలతో బోనాలు ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యం తీసుకొని శివసతుల విన్యాసాలు డప్పు చప్పుళ్ల మధ్య బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ ముత్యాల పోచమ్మ మత్తడి పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్, గ్రామ పాలకవర్గం సభ్యులు, మండల వివిధ పార్టీల నాయకులు రమేష్ వీరప్ప గ్రామ పెద్దలు ఎత్తున భక్తులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాల్కాపూర్ లో కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, ఫిబ్రవరి 18 : కొండాపూర్ మండలం మాల్కాపూర్ గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ ను బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. గ్రామం లో ప్రత్యేకంగా ప్రతీ బుధవారం కూరగాయల మార్కెట్ నిర్వహించేలా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కూరగాయల మార్కెట్ లో తిరుగుతూ పలువురు కూరగాయల అమ్మే మహిళల తో నిర్మలా జగ్గారెడ్డి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యం కోసం ప్రత్యేకంగా బుధవారం రోజున కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. మాల్కా పూర్ గ్రామం లో మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా నాలుగు భవనాలు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే రెండు భవనాలు పూర్తి అయ్యాయని, మరో రెండు భవనాలు త్వరలో సిద్ధం అవుతాయని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, త్వరలో నే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో మాల్కా పూర్ గ్రామ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రవీణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేని నర్సింహా రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టలో అరుంధతి జన్మదిన వేడుకలు

## స్వామి దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య-అనిత దంపతులు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 18 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య-అనిత దంపతుల ప్రథమ పుత్రిక అరుంధతి జన్మదిన సందర్భంగా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో స్వామి వారిని దర్శించు కున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించగా, దేవస్థానం అధికారులు లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం స్వగృహంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను సాదరంగా జరుపుకున్నారు.

# చౌటుప్పల్‌లో హలీం విక్రయాలు ప్రారంభం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 18 : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 19వ తేదీ నుంచి చౌటుప్పల్ బస్టాండ్ ఎదుట ఉన్న గణేష్ హోటల్ వద్ద చికెన్ హలీం విక్రయాలు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు మహమ్మద్ ఇస్మాయిల్, ఇమ్రాన్ తెలిపారు. రుచికరమైన, నాణ్యమైన హలీంను అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు వెల్లడించారు. సంప్రదా య విధానంలో తాజా మాంసం, ఉత్తమ మసాలాలతో హలీంను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. బస్టాండ్ సమీపంలో స్టాల్ ఏర్పాటు చేయడంతో స్థానికులు, ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. సాయంత్రం వేళల్లో హలీం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి హలీంను ఆస్వాదించాలని నిర్వాహకులు కోరారు.



## తహసిల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఉప సర్పంచ్ బానయ్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 18 : కాటారం మండల తహసిల్దార్ నాగరాజును బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక కాటారం ఉప సర్పంచ్ కొండ గొర్ల బానయ్యతో పాటు పలువురు వార్డు సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌ను సత్కరించారు. గ్రామపంచాయతీ సం బంధించిన పలు సమస్యలపై తహసిల్దార్‌కు తెలియజేశారు. తాసి ల్దార్ వెంటనే స్పందించారు.



# వలిగొండలో కళ్యాణలక్ష్మి-షాదీముబారక్ చెక్కుల పంపిణీ

## - లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించిన ఎమ్మెల్యే

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 18 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అర్హులైన కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల అమ్మాయిల వివాహాల కోసం ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని తెలిపారు. ఈ పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు ఉపశమనం కలుగుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల, పట్టణ ప్రజాప్రతి నిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బయ్యారంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప సర్పంచ్ శ్రీనివాస్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 18 : కాటారం మండలం బయ్యారం గ్రామపంచాయతీలో బుధవారం మహిళా సంఘాల సభ్యులకు రెండవ విడత ఇందిరమ్మ చీరలను ఉప సర్పంచ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్ మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ఉపయోగించుకోవాలని సూచించారు.

# ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ కాసాని వీరస్వామి

## సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సూర్యాపేట, ఫిబ్రవరి 18 : కోదాడ నియోజకవర్గంలోని నడిగూడెం మండలం, బృందావనపురం గ్రామంలో కామ్రేడ్ కాసాని వీరస్వామి ఆకస్మిక మరణం కమ్యూనిస్టు శ్రేణులను దిగ్రాంతికి గురి చేసింది. వీరస్వామి నివాసంలో అతని పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి నివాళులర్పించి అంతిమయాత్లో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ కాసాని వీరస్వామి ఎర్రజెండాకే ముద్దుబిడ్డ అని తన తండ్రి కాసాని వీరయ్య నమ్మిన సిద్ధాంతం కొరకు మరణించే వరకు ఎర్రజెండా బిడ్డగా బతికి, పార్టీ పట్ల అసంచలమైన విశ్వాసంతో జీవితాన్ని కొనసాగించారని, అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రతి మనిషికి మరణం తప్పదు కానీ వారి కుటుంబికులు మరణించే వరకు ఎర్రజెండా వదిలి పెట్టలేదని, అటువంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని వారి జ్ఞాపకాలు మర్చిపోలేనివి వారి ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు పనిచేయాలని



బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, బొడ్డు వెంకట నారాయణ, ముసుకు వీరస్వామి, మండవ సైదులు, మండవ పాపయ్య, తుమ్మల వెంకటేశ్వర్లు, బొడ్డు నగేష్, కాసాని నాగయ్య పార్టీ శాఖ కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, శాఖ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు, కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికీ ఆందోళనలు చేస్తాం

## - బిగెస్ట్ హౌస్ ఇంచార్జీ గా కనుకుంట్ల లక్ష్మణ్ నియామకం
## - ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటి (గోదావరిఖని), ఫిబ్రవరి 18 : సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ అన్నారు. బుధవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని బి గెస్ట్ హౌస్ ఆవరణలో జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి లో పని చేస్తున్న పర్మినెంట్ కార్మికుల సమస్యల పరిష్కారం తో పాటు కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటియుసి యాజమాన్యం తో మాట్లాడడంజరుగుతుందన్నారు. ముఖ్యంగా వారికి హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ప్రమాద బీమా అమలు చేయాలని తదితర డిమాండ్‌లపై యాజమాన్యంతో చర్చించడం జరిగిందన్నారు. యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యల ను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం పోరాటాలు ఉద్యమాలు చేయడం జరుగుతుందన్నారు. యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటె సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బి గెస్ట్ హౌస్ నూతన కమిటీ ని నియామకం చేయడం జరిగింది, ఇంచార్జీ గా కనుకుంట్ల లక్ష్మణ్ ను నియమించడం జరిగింది. సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అర్జీ వన్ అధ్యక్షులు ఎం ఎ గౌస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంట్రాక్టు కార్మికుల నాయకులు భూమయ్యతో పాటు సూరిబాబు, అభిబ్, సురేష్ రవీందర్, రాజేష్, జయమ్మ, మల్లీశ్వరి తిరుపతమ్మ, లత తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, ఫిబ్రవరి 18 : ఎస్ఎస్సీ పరీక్షల సన్నద్ధతకై జిల్లా అధికారుల సమన్వయ సమావేశం బుధవారం రోజున కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి ఎస్ఎస్సి పరీక్షల సన్నద్ధతకై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ...రాబోయే ఎస్ఎస్సి పరీక్షల కోసం అన్ని శాఖలు సమర్ధ వంతంగా సన్నద్ధం కావాలని, విద్యార్థులకు ఎట్టి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పరీక్షా కేంద్రాల దగ్గర ఎటువంటి లోటుపాట్లు లేకుండా విద్యార్థులకు ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని వివరిస్తూ వైద్య సదుపాయం, రవాణా సౌకర్యం, పోస్టల్ శాఖపరమైన చర్యలు, 144 సెక్షన్ అమలు చేయడం లాంటివి, విద్యుత్ సౌకర్యం,



ప్రమాదాల పట్ల ,విద్యార్థుల భద్రతా పట్ల ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని విద్యార్థులు 100 శాతం లక్ష్యాలను సాధించుటకు తోడ్పాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, జిల్లా పరీక్షల విభాగం అధికారి నరేందర్, జిల్లా స్థాయి అధికారులు, పోలీసు , రెవెన్యూ , వైద్య ఆర్టీసీ, ట్రెజరీ, ఫైర్ అండ్ సేఫ్టీ, జిల్లా పంచాయతీ శాఖ, విద్యుత్ శాఖ, పోస్టల్ శాఖ, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు హాజరయ్యారు.

# యాంత్రీకరణ స్కీం రైతుల పాలిట వరం

## దేవరకద్ర ఎమ్మెల్యే మధుసుదన్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



వనపర్తి, పిబ్రవరి, 18 : సన్న, చిన్నకారు రైతులతో పాటు అన్ని వర్గాల రైతులకు ఎంతో మేలు చేసే వ్యవసాయ యాంత్రీకరణ స్కీం వరంలాంటిదని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసుదన్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలు, రోటవేటర్, కల్టివేటర్, వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...సన్న, చిన్నకారు రైతులతో పాటు అన్ని వర్గాల రైతులకు ఎంతో మేలు చేసే వ్యవసాయ యాంత్రీకరణ స్కీంను గత బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసి, రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని అన్నారు. రైతులను ఆదుకునాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం దాదాపు రూ. 100 కోట్ల రూపాయల నిధులతో ఈ నెల 9న వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునర్ ప్రారంభించింది అన్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న రైతులకు చిన్న, సన్నకారు, మహిళా రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అర్హతను బట్టి వరి కోత యంత్రాలు, కలుపు మొక్కలు, విత్తనాలు, ఎరువులు కలిపి వేసే యంత్రాలు, గడ్డి కట్టలు కట్టే యంత్రాలు, రోటా వేటర్స్, బ్యాదరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్స్, మైజ్ షెల్లర్స్, పవర్ వీడర్తో పాటు ట్రాక్టర్లను అందిస్తుందని, రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జియంఆర్ గారు కోరారు.

# ఉద్యోగం అంటు డబ్బులు దండుకున్నాడు..

## - గర్భవతిని చేసి... సంబంధం లేదన్నాడు - నిందితునికి 5ఏళ్ల జైలు... రూ.4 వేల జరిమానా...- రూ.3 లక్షల పరిహారం అందజేయాలని కోర్ట్ తీర్పు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్‌సిటి (గోదావరిఖని), ఫిబ్రవరి 18 : ఒక యువతికి ఉద్యోగం ఇప్పిస్తానంటూ డబ్బులు దండుకున్నాడు. ఆపైన పరిచయం పెంచుకొని ప్రేమను నటిస్తూ పెళ్లి చేసుకుంటానని మోసం చేసాడు. ఆ పై ఆ యువతీతో శారీరక సంబంధం పెట్టు కోని గర్భవతిని చేసి తనకు ఎలాంటి సంబంధం లేదని ఆ యువకుడు బుకాయించడంతో బాధిత యువతి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ లను ఆశ్రయించింది. ఆ యువతి పిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీస్ లు కేసు నమోదుచేసి దర్యాప్తుచేపట్టారు. దాంతో న్యాయస్థానం నిందితునికి 5 ఏళ్లపాటు కఠిన కారాగార శిక్ష, రూ. 4 వేల రూపాయల జరిమానా విధించింది. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2015 సంవత్సరంలో గోదావరిఖని కి చెందిన నిందితుడు ముత్యాల సుదర్శన్ పైన భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్లు 493, 496 ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీస్ చట్టం సెక్షన్లు కింద కేసునమోదుచేయబడింది. కరీంనగర్ జిల్లా పరిధిలోని 3వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ కోర్టు, ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ న్యాయస్థానంలో విచారణ జరిగింది. విచారణ అనంతరం న్యాయమూర్తి ఏ.నీరజ నిందితుడికి 5 సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ.4,000 జరిమానా విధించారు. అదనంగా బాధితురాలికి రూ.3 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఎఫ్‌సిఐ నివాసురాలైన గంగారపు శారదాదేవి సంవత్సరంలో అడ్డగుంటపల్లికి చెందిన ముత్యాల సుదర్శన్ తో పరిచయం ఏర్పడింది. 2010లో అతడు ఆమెను పెళ్లి చేసుకుని ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకున్నాడు. అనంతరం కొన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత ఆమెను గర్భవతిని చేసి,“నీకు నాకు సంబంధం లేదు, నువ్వు తక్కువ కులస్తురాలివి” అంటూ ఆమెను, ఆమె తమ్ముడిని, తల్లిని దూషించి మోసం చేశాడని బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఆ ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో అప్పటి దర్యాప్తు అధికారి డీఎస్పీ ఎస్.మల్లారెడ్డి (ప్రస్తుతం అడిషనల్ డీసీపీ, సైబర్ క్రైమ్, హైదరాబాద్)గా వ్యవహరించగా, కోర్టులో ప్రభుత్వ తరఫున ఏపీపీ కోలా ఝాన్సీ వాదనలు వినిపించారు. కోఆర్డినేషన్ ఆఫీసర్‌గా వన్ టౌన్ ఏ.ఇంద్రసేనారెడ్డి లైజన్ ఆఫీసర్‌గా వి.తిరుపతి రావు (ఏఎస్ఐ), సీడీఓగా ఏ.మహేందర్ (పీసీ) విధులు నిర్వహించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి,పక్కా సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించడంతో నిందితుడికి శిక్ష ఖరారు చేయడంలో ప్రాసిక్యూషన్ టీమ్ కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులను, సిబ్బంది ని రామగుండం అంబర్ కిషోర్ ఝా అభినందించారు.



# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## - గద్దె శంకర్‌కు రూ.2.75 లక్షల ఎల్ఓసి
## - అందజేసిన ఎమ్మెల్యే కుంభం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 18 : పేదల ఆరోగ్య అవసరాలకు ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.2 లక్షల 75 వేల ఎల్ఓసిని గద్దె శంకర్‌కు శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయు క్తంగా మారిందన్నారు. అర్హులైన వారు ప్రజాప్రతినిధులను సంప్రదిం చి ఈ సాయం పొందాలని సూచించారు. కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ పాల్వ వెంకటేష్, పల్లెర్ల యాదగిరి, ఎండి ఫసి యుద్దీన్, ఆంజనేయులు, వంశీ గద్దె తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీని అట్టడుగు నుంచి జిల్లా వరకు బలోపేతం చేయాలి

### - పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులై కదలాలి
### - ప్రభుత్వ సలహాదారు హర్కర

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

రామగుండం, ఫిబ్రవరి 18 : పల్లె నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసినందుకు ప్రతి నాయకుడు కార్యకర్త సైనికులు లాగా కదలాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మణిపూర్ సుర చంద్‌పూర్ ఎస్ఎస్సీ అబ్జర్వర్ హర్కర్ వేణు గోపాల రావు అన్నారు బుధవారం మణిపూర్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. సంగతన్ సృజన్ అభియాన్ ప్రాముఖ్యతను కాంగ్రెస్ పార్టీ సాధారణ సభ్యుల నుంచి నేతల వరకు అవగాహన చేసుకునే అందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అభియాన్ ప్రాముఖ్యతను హర్కర్ వేణుగోపాలరావు వివరించారు. సంస్థ గత బలోపేతం ప్రక్రియలో భాగంగా జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్లు దాఖలు చేయడానికి అర్హులైన ఆసక్తిగల పార్టీ నాయకులందరూ ముందుకు రావాలని మణిపూర్ చురచంద్పూర్ అబ్జర్వర్ ఎక్కడ వేణుగోపాల రావు కోరారు ఈ ప్రెస్ మీట్ లో మణిపూర్ చురచంద్పూర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



## ఏడుపాయల హుండీ ఆదాయం రూ.39లక్షల 87 వేలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, ఫిబ్రవరి 18 : తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శ్రీ ఏడు పాయల వన దుర్గామాత మహాశివరాత్రి ఆలయ హుండిని బుధవారం రోజు గోకుల్ షెడ్‌లో లెక్కించినట్లు ఆలయ కార్యనిర్వ హణాధికారి వీరేశం,దేవాదాయ శాఖ స్పెషల్ ఆఫీసర్,సహాయ కమిషనర్ చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శ్రీవెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించగా 29 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.39 లక్షల 87 వేల 178 రూపాయలు వచ్చిందనీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పల్లె సాయిబాబా, బ్రాహ్మ చారి, నరేష్, మహేష్,దీపక్ రెడ్డి, సాయిరెడ్డి, యాదగిరి,బలరాం, తది తరులు పాల్గొన్నారు. లెక్కింపు సందర్భంగా పాపన్నపేట ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ఈనెల 20 వరకే పత్తి కొనుగోళ్లు

## - వెల్గటూర్ ఏఎంసీ ఛైర్ పర్సన్
## - గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ధర్మపురి, ఫిబ్రవరి 18 : పత్తి రైతులు తమ పత్తిని సిసిఐ కి విక్రయించే వారు ఈనెల 20 లోపు విక్రయించుకోవాలని జగిత్యాల జిల్లా వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 20 వరకే ఎండపల్లి మండలంలోని కొత్తపేట శాతవాహన జిన్నింగ్ ఢ ప్రెస్సింగ్ మిల్ లో పత్తి కొనుగోలు చేయుటకు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) వరంగల్ బ్రాంచ్ వారు నిర్ణయించారని, అనంతరం సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తామని సీసీఐ తెలిపిందన్నారు. ఈనెల 21 నుండి రైతులు వారి యొక్క పత్తిని సిసిఐకి అమ్ము కొనుటకు స్లాట్ బుకింగ్ విధానం ముగుస్తుంది. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆదిలాబాద్ చిన్నారుల ప్రభంజనం

## అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

(ప్రజాలక్ష్యం బ్యూరో)

ఆదిలాబాద్, ఫిబ్రవరి 18:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఆటల పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఈ నెల 17న జరిగిన ఈ పోటీల కోసం జిల్లా నుంచి 26 మంది విద్యార్థులు హైదరాబాద్‌కు వెళ్లగా, వారు పాల్గొన్న దాదాపు అన్ని విభాగాల్లోనూ సత్తా చాటారు. ఈ నెల 16వ తేదీన జిల్లా కలెక్టర్ స్వయంగా జెండా ఊపి ప్రత్యేక బస్సులో ఈ క్రీడాకారులను హైదరాబాద్‌కు పంపించిన విషయం తెలిసిందే. మన జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని కలెక్టర్ గారు ఆకాంక్షించగా, దానికి తగ్గట్టుగానే విద్యార్థులు క్రమశిక్షణతో ఆడి విజేతలుగా నిలిచారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడా విభాగాల్లో ఆదిలాబాద్ విద్యార్థులు పట్టుదలతో పోరాడి ఏకంగా 35 బహుమతులను తమ ఖాతాలో వేసుకున్నారు. అత్యధిక పాయింట్లతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచి, జిల్లా కీర్తిని రాష్ట్ర రాజధానిలో చాటారు. ఈ విజయం పట్ల జిల్లా కలెక్టర్ ఉప్కం తిరుపతి, బోధన సిబ్బంది రాజన్న, పుష్పవాణి, అశోక్, విద్యార్థులకు అభినందనలు తెలియజేయగా, ప్రత్యేక పాఠశాలల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సంత్ సేవాలాల్ మార్గంలో నడవాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

(ప్రజాలక్ష్యం బ్యూరో)

ఆదిలాబాద్, ఫిబ్రవరి 18:బంజారా జాతి ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో బుధవారం నిర్వహించిన 287వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఒక వర్గానికే పరిమితం కాదని, సమాజ సంస్కరణ, పర్యావరణ పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. యువత కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, సేవాలాల్ బోధించిన అహింస, సత్యం, క్రమశిక్షణను జీవితంలో ఆచరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న బంజారా భవన్ పనులు త్వరలో పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. గిరిజనుల కుల ధ్రువీకరణ పత్రాలు, అటవీ భూముల హక్కుల సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తామని చెప్పారు. జయంతి కార్యక్రమానికి మారుమూల తండాల ప్రజల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, గ్రీవెన్స్ కౌంటర్ల ద్వారా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్లోని ట్యాంక్ బండ్పై సేవాలాల్ విగ్రహం, జిల్లా కేంద్రంలో బంజారా మ్యూజియం ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, బంజారా సంస్కృతి గొప్పదని, దాన్ని భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత గిరిజన ప్రజలపై ఉందని అన్నారు. ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య సేవల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కి ఐ టి డి ఏ ద్వారా చర్యలు చెప్పాడుతాం అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష ప్రజల వినతి



మేరకు పట్టణంలో సేవాలాల్ చౌక్ ఏర్పాటుపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ తదితరులు కలిసి బంజారా నాయక్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేసిన బంజారా మహిళల సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఎంపీ జి.నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య, నేతలు జోగు రామన్న, రాథోడ్ బాపూరావ్, నరేష్ జాదవ్, అధికారులు అంబాజీ, సురేష్, పార్థసారథి, బంజారా సంఘాల ప్రతినిధులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాలుడిని మానవత్వంతో ఆదుకోవాలి

## - రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

## - బాలుడి కుటుంబానికి 1 లక్షా 53 వేల రూపాయల ఆర్థిక సాయం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, ఫిబ్రవరి 18:అనారోగ్యంతో చికిత్స పొందుతున్న భద్రాద్రి జిల్లా పాత పాల్వంచకు చెందిన బాలుడు బద్రిని మానవత్వంతో ఆదుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 46వ డివిజన్ పాత పాల్వంచకు చెందిన సీతారామరాజు, ప్రమీల దంపతుల కుమారుడు బద్రి ఇటీవల అనారోగ్యంతో పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి వైద్య చికిత్స నిమిత్తం వెళ్ళగా ఇంజక్షన్ వికటించి తీవ్ర అనారోగ్యం పాలవగా, విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యానికి లక్షలాది రూపాయలు అవసరమవుతుండగా పాత పాల్వంచలోని కొంత మంది దాతలు మానవత్వంతో 1 లక్షా 53 వేల రూపాయలు సేకరించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలోబుధవారం ఈ పైకాన్ని కొత్వాలతోపాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు బాలుడి తండ్రి సీతారామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ, బాలుడి చికిత్సకు లక్షల రూపాయలు అవసరం వుందని, దాతలు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శిరీష, గౌరీ, నాగమణి, ఆదిలక్ష్మి, వినయ్, వాసుమల్ల సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలి : జిల్లా కలెక్టర్ కె.హరిత



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18:ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండలం మెడి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, తరగతి గదులు, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారం సకాలంలో అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సంబంధం చేయాలని, ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి సిబ్బంది హాజరు పట్టిక, సరుకుల నిల్వలు, విద్యా బోధన తీరు పరిశీలించారు. ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంటశాల, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థినుల ఆరోగ్య పట్ల దృష్టి సారించాలని తెలిపారు. మండలంలోని పల్లె దవాఖానా ను సందర్శించి సార్ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలు, మందుల నిల్వల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న సామూహిక మరుగుదొడ్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల సంఖ్య, సౌకర్యాల వివరాలు తెలుసుకుని పిల్లలకు ఇవ్వవలసిన పోషక ఆహారం క్రమం తప్పకుండా అందించాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యశాల అందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని సావర్ ఖేడా గ్రామంలో ఆదర్శ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం -- కొత్వాల

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, ఫిబ్రవరి 18:తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికే కట్టుబడి వున్నదని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 46 డివిజన్ పాత పాల్వంచ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన కొత్వాల విమలాదేవి ని, ఆమె భర్త కొత్వాల శ్రీనివాసరావు ను ముస్లిం మైనార్టీ సోదరులు ఘనంగా సన్మానించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలోబుధవారం ముస్లిం మైనార్టీ సోదరులు వారిని శాలువా, బొకేలతో సత్కరించారు. స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ, కార్పొరేషన్ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ సోదరులు కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేశారనీ, వారందరికీ కాంగ్రెస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కే జూట్ బ్యాగుల తయారీ

## - శిక్షణను సద్వినియోగం చేసుకోండి

## - సింగరేణి ఆర్జీ-3 ఏరియా సేవా అధ్యక్షురాలు, జీఎం.

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

గోదావరిఖని టౌన్, ఫిబ్రవరి 18:పర్యావరణ పరిరక్షణ కొరకు జూట్ బ్యాగుల తయారీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు సుంకర తిరుమల, జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన రత్నాపూర్ గ్రామంలో సింగరేణి సేవా సమితి, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు సహకారంతో జ్యూట్ బ్యాగు శిక్షణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ముఖ్యంగా నేడు ప్లాస్టిక్ వినియోగము, ప్లాస్టిక్ సంచుల వినియోగము, ఇతర ప్లాస్టిక్ వస్తువులు వినియోగము తీవ్రంగా పెరిగిందని అన్నారు. దీని మూలంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మన పూర్వీకులు చేతి గోనే సంచులు వాడే విషయాన్ని గుర్తు చేశారు. కానీ నేడు ఆహారంతో పాటు ప్రతి వస్తువును కూడా ప్లాస్టిక్ బ్యాగులలో తీసుకో పోవడం వల్ల అనేక రోగాల బారిన పడుతున్నామని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జూట్ బ్యాగులు తయారీ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి మహిళ తన వంతు కర్తవ్యం గా ఇటు కుటుంబాన్ని చూసుకుంటూ అటు ఉపాధి కోసం ఇటువంటి శిక్షణా తరగతులలో పాల్గొనాలని వారు కోరారు. ఈ శిక్షణ ద్వారా తాను నేర్చుకొని స్వయం ఉపాధి పథకం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. సింగరేణి యజమాన్యం స్థానిక ప్రభావిత గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తుందన్నారు. ఈ క్రమంలోనే స్థానిక యువతకు, మహిళలకు, భూనిర్వాసితులకు స్వయం ఉపాధి కల్పించే అవకాశాలలో భాగంగా ఇటువంటి శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానిక ప్రభావిత గ్రామాల అభివృద్ధికి ఏ విధంగా అయినా సింగరేణి



యజమాన్యం తోడ్పడుతుందని వారు అన్నారు. ఈ సందర్భంగా వీరిద్దరిని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ పొన్నవేని రాజేశం, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, సేవా సెక్రటరీ రాళ్లబండ. ఉమారాణి, అస్సిటెంట్ సెక్రెటరీ భాస్కరల. అరుణ, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, జక్కుల పద్మ చందన్, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశ్రీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, ఇన్ స్ట్రక్టర్ బోడా క్రాంతి, కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ అధికారి పాక దైవాధీనంకు ఘన నివాళులు

## ఆయన ఆత్మకు శాంతి చేకూరలన్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజిగిరి (ఘట్కేసర్) ఫిబ్రవరి 18:సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహించి సీనియర్ అండర్ మేనేజర్గా పదవీ విరమణ పొంది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్, సుప్రభాత్ టౌన్‌షిప్, కొర్రెములలో నివాసం ఉంటున్న పాక దైవాధీనం సోమావారం అకాలంగా మరణించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు ఆయన చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు.

నిర్వహించిన సంతాప సభలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, దైవాధీనం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై సంఘానికి ఎప్పటికప్పుడు మార్గదర్శక సూచనలు అందిస్తూ ఉద్యమాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన అకాల మరణం అందరి హృదయాలను కలిచివేసిందని పేర్కొన్నారు. అలాగే దైవాధీనం జీవిత భాగస్వామికి రావాల్సిన పెన్షన్ విషయంలో అసోసియేషన్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. పాక దైవాధీనం సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వృద్ధాప్యాన్ని లెక్కచేయకుండా సేవాభావంతో ముందుండేవారని వక్తలు తెలిపారు. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబ సభ్యులు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సంతాప సభలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సీనియర్ సిటిజన్లు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొని, పాక దైవాధీనంతో గడిపిన అనుభవాలను స్మరించుకున్నారు.

ప్రజాలక్ష్యం



# సినిమా న్యూస్



## మీరా జాస్మిన్ టాలీవుడ్ లో సెకెండ్ ఇన్నింగ్స్!



కేరళ కుట్టి మీరాజాస్మిన్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అసవరం లేని పేరు. తెలుగులో నటించింది కొన్ని సినిమాలే? వాటితోనే తనదైన ముద్ర వేసింది. అమ్మడు అందం, అభినయంతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. -అమ్మాయి బాగుంది-,- గుడుంబా శంకర్-, - భద్ర-, - రారాజు-, -మహారధి-, -గోరింటాకు- లాంటి చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలతో పాటు పేర్లలల్ గా కన్నడ, తమిళ, మలయాళ భాషలో కూడా సినిమాలు చేసింది. అమ్మడు ఎక్కువగా మాతృ భాషకు ప్రాధన్యత ఇచ్చి పనిచేసింది. తెలుగులో చివరిగా స్వాగ్ అనే చిత్రంలో నటించింది. వాస్తవానికి 2013 తర్వాత కేవలం రెండు తెలుగు సినిమాల్లోనే నటించింది. అవి ఆశించిన ఫలితాలు సాధించలేదు. అటుపై 2014లో ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టింది. దీంతో తెలుగు సినిమాలకు పర్తిగా దూరమైంది. అప్పటి నుంచి ఇతర భాషల్లోనే బిజీగా కొనసాగింది. ప్రస్తుతం మాలీవుడ్, శాండిల్ వుడ్ లో ఎక్కువ సినిమాలు చేస్తోంది. అయితే తాజాగా మీరాజాస్మిన్ మళ్లీ టాలీవుడ్ లో కంబ్యాక్ అయ్యే ప్రయత్నాలు చేస్తోంది. వేర్వేరు భాషల్లో సెకెండ్ ఇన్నింగ్స్ కొనసాగిస్తోన్న నేపథ్యంలో తెలుగులో మళ్లీ ఎందుకు పని చేయకూడదు అన్న ఆలోచన నుంచి అమ్మడు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.గతంలో ఉన్న పాత పరిచయాలతో టాలీవుడ్ మేనేజర్లకు టచ్ లో కి వెళ్తోందని తెలిసింది. మీరాజాస్మిన్ వయసు 44 ఏళ్లు. కీలక పాత్రలటకు..క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మంచి అవకాశాలు వస్తాయి. అంతకంటే ముందే సీనియర్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ చెప్పొచ్చు. చిరంజీవి, బాలయ్య, వెంకటేష్, నాగార్జున లాంటి స్టార్లకు మ్యాచ్ అవుతుంది. ఆ నలుగురు హీరోలకు హీరోయిన్ల సమస్య ఎప్పుడూ ఉంటుంది. కాబట్టి మేకర్స్ సీనియర్లకు జోడీగా ఎంపిక చేయొచ్చు. వీరితో మీరాజాస్మిన్ నటించింది లేదు. తర్వాత తరం స్టార్లతోనే సినిమాలు చేసింది. ఈనేపథ్యంలో సీనియర్ల సరసన ఫ్రెష్ అప్పిరియన్స్ ఇస్తోంది. ప్రస్తుతం మాలీవుడ్, కన్నడలో కూడా సీనియర్ హీరోల చిత్రాల్లోనే నటిస్తోంది. మోహన్ లాల్ హీరోగా నటిస్తోన్న 366 చిత్రంలో ఈ భామే హీరోయిన్ గా నటిస్తోంది. ఇందులో ఆమె నైసీ అనే పాత్రలో మోహన్ లాల్ కు భార్య గా నటిస్తోంది. దాదాపు 13 ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి నటించడం మరో ఇంట్రెస్టింగ్ విషయం. లాల్ నటించిన గత సినిమాల్లోనూ మీరాజాస్మిన్ నటించింది. అయితే అవి పూర్తి స్థాయి పాత్రలు కాదు. మీరాజాస్మిన్ నటిగా ఎదిగే క్రమంలో వచ్చిన అవకాశాలు అవన్నీ. తాజా అవకాశం పట్ల అమ్మడు ఎంతో సంతోషంగా ఉంది.



## మస్ కా దాస్ మరో సాహసం చేస్తున్నాడా?

మస్ కా దాస్గా పేరు తెచ్చుకున్న విశ్వక్ సేన్ గత కొంత కాలంగా తన పట్టుని కోల్పోయి వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొంటున్నాడు. తాను డైరెక్ట్ చేసి నటించిన -దాస్ కా ధమ్కీ-తరువాత విశ్వక్ హిట్టు మాట విని దాదాపు మూడేళ్లవుతోంది. మధ్యలో -గామి- ఆకట్టుకున్నా తన మార్కు సినిమా కాకపోవడంతో అభిమానులు కొంత నిరాశకు గురయ్యారు. వారి కోసం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాఖీ చేసినా ఫలితం లేకుండా పోయింది. లేడీ గెటప్ ధరించి ఫస్ట్ టైమ్ ప్రయోగం చేయాలని ప్రయత్నించినా నో యూజ్. ఇవన్నీ పక్కన పెట్టి కామెడీ డ్రామాతో ఆకట్టుకోవాలని -జాతిరత్నాలు- డైరెక్టర్ అనుదీప్ కెవీతో కలిసి చేసిన -ఫంకీ- ఫస్ట్ రోజే డిజాస్టర్ టాక్ సొంతం చేసుకుని షాక్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో విశ్వక్‌సేన్ తీసుకున్న తాజా నిర్ణయం అభిమానులతో పాటు ఇండస్ట్రీ వర్గాలని, సామాన్య ఆడియన్స్‌ని షాక్‌కు గురి చేస్తోంది. ప్రస్తుతం లెగసీ, కల్ట్ సినిమాల్లో నటిస్తున్న విశ్వక్‌సేన్ తన తదుపరి మూవీని యువ సుధా ఆర్ట్స్ బ్యానర్‌లో చేయబోతున్నాడు. దీనికి రజత్ రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించనున్నాడు. రజత్ రవిశంకర్ కోలీవుడ్ డైరెక్టర్. దాదాపు ఏడేళ్ల క్రితం కార్తి, రకుల్ ప్రీత్‌సింగ్ జంటగా -దేవ్- మూవీని రూపొందించాడు. ఇది కార్తి కేరీర్‌లోనే అత్యంత భారీ డిజాస్టర్ మూవీగా నిలిచి షాక్ ఇచ్చింది. దీంతో డైరెక్టర్‌గా రజత్ రవిశంకర్‌కు ఏడేళ్లు విరామం తీసుకోవాల్సి వచ్చింది.కార్తీ లాంటి ప్రామిసింగ్ హీరోకే భారీ డిజాస్టర్ ఇచ్చిన ఈ దర్శకుడితో ఇప్పుడు విశ్వక్‌సేన్ కలిసి సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అందరిని షాక్‌కు గురి చేస్తోంది. అయితే గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని రజత్ రవిశంకర్ ఈసారి పక్కా స్క్రిప్ట్‌తో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. యువ సుధా ఆర్ట్స్ ఎన్టీఆర్ -దేవర- మూవీతో నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టిన విషయం తెలిసిందే. త్వరలో -దేవర- సీక్వెల్‌ని కూడా పట్టాలెక్కించ డానికి రెడీ అవుతోంది. మరి కొన్ని భారీ సినిమాలు చర్చలు దశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో విశ్వక్‌సేన్, రజత్ రవిశంకర్ కాంబినేషన్‌లో ఓ క్రేజీ సినిమాకు శ్రీకారం చుడుతోంది. ప్రతిష్టాత్మక చిత్రాల సంస్థగా పేరు తెచ్చుకున్న యువ సుధా ఆర్ట్స్ విశ్వక్‌సేన్ మూవీని ప్రతిష్టాత్మకంగా తీసుకుని భారీ స్థాయిలో నిర్మించాలని ప్లాన్ చేస్తున్నట్టుగా ఇన్ సైడ్ టాక్. త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న ఈ మూవీతో విశ్వక్‌తో పాటు తనకు తిరుగులేని సక్సెస్‌ని రజత్ రవిశంకర్ సొంతం చేసుకుంటాడా? అన్ని వేచి చూడాల్సిందే.

## సత్తా చాటుతున్న తెలుగమ్మాయిలు.. వారికి చెక్ పెట్టనున్నారా?



సాధారణంగా సొంత ఇండస్ట్రీలో అవకాశాలు రాకపోతే పక్క భాషా ఇండస్ట్రీలో సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్న హీరోయిన్స్ చాలామంది ఉన్నారు. ఇక మిగతా భాషల హీరోయిన్స్ గురించి కాస్త పక్కన పెడితే..ముఖ్యంగా తెలుగు హీరోయిన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలుగమ్మాయిలు డిమాండ్ చేస్తారని దర్శక నిర్మాతలు కామెంట్లు చేస్తుంటే.. అసలు తెలుగమ్మాయిలకు అవకాశాలే ఇవ్వడం లేదని మరికొంతమంది తమ అభిప్రాయాలుగా చెప్పుకొస్తున్నారు. కానీ కంటెంట్ మనలో ఉంటే తెలుగు, తమిళ్ అని తేడా లేకుండా ప్రజలు ఆదరిస్తారు అని నిరూపిస్తున్నారు ఈమధ్యకాలపు యువ హీరోయిన్లు. నిజానికి తెలుగమ్మాయిలు గ్లామర్ షో చేయడానికి వెనుకడుగు వేస్తున్న నేపథ్యంలో పక్క రాష్ట్రాల హీరోయిన్లు తెలుగులో సత్తా చాటుతూ దూసుకుపోతున్నారు. ఈ క్రమంలోనే సహజ నటనతో పాపులారిటీ దక్కించుకోవడానికి సిద్ధమయ్యారు. అందులో భాగంగానే ఒకవైపు తమ అద్భుతమైన నటనను ప్రదర్శిస్తూనే.. మరొకవైపు గ్లామర్ షో చేయడానికి కూడా ముందుకు వస్తున్నారు. అలాంటి వారిలో వైష్ణవి చైతన్య గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గా కెరియర్ మొదలుపెట్టిన ఈమె.. ఆ తర్వాత యూట్యూబ్ లో షార్ట్ ఫిలిమ్స్ చేస్తూ పేరు దక్కించుకుంది.'ఓ బేబీ' సినిమాతో ఓవర్ నైట్ లోనే సెలబ్రిటీ అయిపోయింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లాంటి సెలబ్రిటీల చేత తెలుగమ్మాయిలు సత్తా చాటుతున్నారు.. ఇక వైష్ణవి ని చూసి తెలుగు ఇండస్ట్రీలోకి అమ్మాయిలు వస్తారు అని అనిపించేలా చేసింది . నిజానికి తెలుగమ్మాయిలు గ్లామర్ షో చేయడానికి వెనుకడుగు వేస్తున్న నేపథ్యంలో పక్క రాష్ట్రాల హీరోయిన్లు తెలుగులో సత్తా చాటుతూ దూసుకుపోతున్నారు. ఈ క్రమంలోనే సహజ నటనతో పాపులారిటీ దక్కించుకోవడానికి సిద్ధమయ్యారు. అందులో భాగంగానే ఒకవైపు తమ అద్భుతమైన నటనను ప్రదర్శిస్తూనే.. మరొకవైపు గ్లామర్ షో చేయడానికి కూడా ముందుకు వస్తున్నారు. అలాంటి వారిలో వైష్ణవి చైతన్య గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గా కెరియర్ మొదలుపెట్టిన ఈమె.. ఆ తర్వాత యూట్యూబ్ లో షార్ట్ ఫిలిమ్స్ చేస్తూ పేరు దక్కించుకుంది.'ఓ బేబీ' సినిమాతో ఓవర్ నైట్ లోనే సెలబ్రిటీ అయిపోయింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లాంటి సెలబ్రిటీల చేత తెలుగమ్మాయిలు సత్తా చాటుతున్నారు.. ఇక వైష్ణవి ని చూసి తెలుగు ఇండస్ట్రీలోకి అమ్మాయిలు వస్తారు అని అనిపించేలా చేసింది . ఆ తర్వాత వచ్చిన అమ్మాయి శివాని నాగారం.'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' సినిమాతో హీరోయిన్గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన శివాని 'లిటిల్ హార్ట్స్ ' సినిమాతో ఓవర్ నైట్ లోనే సెలబ్రిటీ అయిపోయింది. అమాయకత్వపు నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ప్రస్తుతం 'హే భగవాన్' అంటూ మరోసారి ప్రేక్షకులకు గిలిగింతలు పెట్టడానికి సిద్ధమయ్యింది ఈ వయ్యారి. ఇకపోతే తమ నటనతో పాటు గ్లామర్ తో కూడా పిచ్చెక్కించేస్తోంది మరో తెలుగు అమ్మాయి మానస వారణాసి. పక్కా హైదరాబాదీ అయిన ఈమె చిన్నప్పుడు ఇక్కడే చదువుకుంది . కానీ తన తండ్రి ఉద్యోగరీత్యా మలేషియా వెళ్ళిపోయింది. అక్కడే పదవ తరగతి వరకు చదువుకున్న ఈమె మళ్లీ హైదరాబాద్ కి వచ్చి వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ లో చదువుకుంది. ఆ సమయంలో మోడలింగ్ వైపు అడుగులు వేసిన ఈమె.. 2020లో మిస్ తెలంగాణగా నిలిచి , అదే ఏడాది ఫెమినా మిస్ ఇండియా, మిస్ ఇండియా వరల్డ్ కిరాటాలు కూడా సొంతం చేసుకుంది. అలాంటి ఈమె తాజాగా 'కపుల్ ఫ్రెండ్లీ' అంటూ ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలలోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న మానస వారణాసి.. ఈ సినిమాతో తన నటనను నిరూపించింది. అంతేకాదు ఈ ఒక్క సినిమాతో ట్రెండింగ్ లో నిలిచింది ఈ ముద్దుగుమ్మ. అలా ఈ ముగ్గురు హీరోయిన్లు కూడా తమ నటనతో ఒకరి తర్వాత ఒకరు సత్తా చాటుతూ వరుస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్నారు. అటు ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్న పక్క రాష్ట్రాల హీరోయిన్లు అనగా రుక్మిణి వసంత్, అనుపమ పరమేశ్వరన్, ఖయాదూ లోహర్, మమితాబైజు ఇలా కొంతమంది హీరోయిన్లకు చెక్ పెడుతూ టాలీవుడ్ లోనే అవకాశాలు అందుకుంటూ దక్షిణాదిలో తమ కంటూ ఒక గుర్తింపును దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇక వీరిని బట్టి చూస్తుంటే ఇప్పటికైనా తెలుగు ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలకు అవకాశాలు ఇవ్వరు అనే పాత పదాన్ని పక్కన పెట్టాలి అని.. టాలెంట్ ఉంటే తెలుగు పరిశ్రమ కచ్చితంగా ఆదరిస్తుంది అని నిరూపిస్తున్నారు. ఇక మునుముందు ఇండస్ట్రీలోకి రావాలనుకునే అమ్మాయిలకు వీరు రోల్ మోడల్ అని కూడా చెప్పవచ్చు.

## కనకవతి బాలీవుడ్ లో బ్యాక్ టూ బ్యాక్!



రుక్మిణీ వసంత్ సౌత్ ఇండస్ట్రీలో మారుమ్రోగుతోన్న పేరు ఇది. -కాంతార చాప్టర్ వన్- లో కనకవతి పాత్రతో అమ్మడు ఊహించని రేంజ్ లో కనెక్ట్ అయింది. అందం, అభినయంతో తెలుగు ఆడియన్స్ కు మరింత దగ్గరైంది. అంతేనా వరుసగా పాన్ ఇండియా చిత్రాలకు కమిట్ అవుతూ అంతకంతకు సంచలనం అవుతోంది. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తోన్న -టాక్సిక్- లో అమ్మడు కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తోన్న మరో పాన్ ఇండియా చిత్రం -డ్రాగన్- లోనూ ఛాన్స్ అందుకుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తోన్నఈ యాక్షన్ థ్రిల్లర్ పై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. మరిన్ని కొత్త ప్రాజెక్ట్ లు అందుకుంటుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. టాలీవుడ్ సీనియర్ హీరోలకు అమ్మడు పర్ఫెక్ట్ ఛాయిస్ గా నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగులో ఒక్క సినిమా కూడా చేయకుండా ఓరేంజ్ లో పాపులారిటీ సంపాదించింది. స్ట్రెయిట్ చిత్రంతో హిట్ అందుకుంటే రెట్టింపు క్రేజ్ తో దూసుకుపోతుం దనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే ఊపులో రుక్మిణీ బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతోంది. కార్తీక్ ఆర్యన్ హీరోగా -కిల్- ఫేం నిఖిల్ నగేష్ ఓ చిత్రం తెరకెక్కించడానికి రెడీ అవుతున్నారు.

## రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

### అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,ఫిబ్రవరి18 :రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. ఈ మేరకు సచివాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఐ.టి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ కమిషనర్ శశాంక, ఐటి శాఖ ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా ఇతర సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థలకు పూర్తి స్థాయిలో తగు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసారు. ఇప్పటికే, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పలు మార్లు డేటా సెంటర్ల ఏర్పాటుపై సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేశారని అన్నారు. డేటా కేంద్రాల ఏర్పాటుకు పొరుగు రాష్ట్రాలను మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ లతో పాటు ఉత్తరప్రదేశ్ లలో ఇస్తున్న రాయితీలపై చర్చించారు. డాటా సెంటర్ల ఏర్పాటుకు 100 శాతం గ్రీన్ ఎనర్జీ సోర్స్ సౌకర్యం, కావాల్సిన విద్యుత్ ను బహిరంగ సేకరణ ద్వారా పొందడం, డెడికేటెడ్ పవర్ సప్లై నెట్వర్క్ ఎస్.జి.ఎస్.టి రీ-ఇంబర్సుమెంట్ తదితర అభ్యర్థనలు డేటా సెంటర్ల ఇన్వెస్టర్లు కోరుతున్నందున, ఈ అంశాలపై అధ్యయనం చేయాలని సి.ఎస్ సూచించారు. ఈ డేటా సెంటర్ల ఏర్పాటుతో రాష్ట్రం లో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలతో పాటు అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు.

## మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసు

మొదటిపేజీ తరువాయి

పోలీసులు భారీగా తరలివచ్చారు. ఆయన నివాసం చుట్టూ వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకుని అరెస్టును అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట, ఉద్రిక్తత నెలకొంది. చివరకు బీఆర్ఎస్ శ్రేణులను చెదరగొట్టిన పోలీసులు సుమన్‌ను అరెస్ట్ చేశారు.

## మక్తల్‌లో 20 నుంచి 24 వరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

మొదటిపేజీ తరువాయి

శ్రీహరి సూచించారు. ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొనేందుకు 33 జిల్లాలనుంచి క్రీడాకారులు రానుండటంతో అన్ని ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే వారికి వసతులు తదితర అంశాల్లో ఎలాంటి అసౌకర్యం కలుగుకుండా చూసుకోవాలని తెలిపారు. క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులను కబడ్డీ పోటీల్లో భాగస్వాములను చేయాలని విద్యాశాఖ అధికారులను మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. ఈ కబడ్డీ పోటీలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అతిథులుగా హాజరవుతున్నారని, వారందరిని గౌరవించుకోవాలని సూచించారు. పోలీస్, స్పోర్ట్స్, శానిటరీ, మున్సిపల్, విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడూ జిల్లా ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ కబడ్డీ పోటీలను విజయవంతానికి కృషిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా కబడ్డీ పోటీలను సవాల్‌గా తీసుకోని అధికారులతో కలిసి ముందుకుపోవాలని మంత్రి చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా క్రీడల అధికారి, విద్యుత్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవో అధికారులు, మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంతులు పాల్గొన్నారు.

## నగరంలో పారిశుద్ధ్యానికి పెద్దపీట

మొదటిపేజీ తరువాయి

నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమని సి.ఎస్ అన్నారు. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ మరింత సమర్ధవంతంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. చెత్త సేకరణ (డ్రై, వెట్ వేస్ట్), ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సి.ఎస్ ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, సమయానుసారంగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థలను శుభ్రపరిచే చర్యలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె.శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజన, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, జోనల్ కమిషనర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి

అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కె ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్దిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్దిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్

హైదరాబాద్,ఫిబ్రవరి18 :ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు లైన్ క్లియర్ అయ్యింది. మున్సిపల్ ఎన్నికపై గతంలో ఉన్న స్టేను తెలంగాణ హైకోర్టు ఎత్తివేసింది. ఈసీ, కలెక్టర్ తుది నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ ఎన్నికపై రెండు రోజుల క్రితమే హైకోర్టు స్టే విధించగా.. దాన్ని ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి మిస్సింగ్‌పై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరుగగా.. యాదగిరిని కోర్టు ముందు హాజరుపర్చారు ఇబ్రహీపట్నం పోలీసులు. అతడి స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డ్ చేసింది. బీఆర్ఎస్ నేతలు తనను బలవంతంగా చీరాలకు తీసుకెళ్లి రిసార్ట్‌లో బంధించారని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు దాదాపు 12 గంటల పాటు హైదరాబాద్ మొత్తం తిప్పి చీరాలకు తీసుకెళ్లారని యాదగిరి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం పంచాయితీ తెలంగాణ హైకోర్టుకు చేరింది. కోర్టు ఆదేశాలతో ఇబ్రహీంపట్నం 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరిని హైకోర్టులో హాజరుపరిచారు పోలీసులు.

# 20ఏండ్ల కల-సాకరమైనవేళ

## సతుల గెలుపుతో...పతుల కళ్ళల్లో ఆనందం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

లక్షెటిపేట, ఫిబ్రవరి 18:లక్షెటిపేట మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో సతుల గెలుపుతో పతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసింది. మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో మున్సిపాలిటీలో ఉన్న 15సిట్లకు గాను 7సీట్లు మహిళలకు కేటాయించడం విశేషం. ఇక్కడ చైర్మన్, వైస్ చైర్మన్ లు కూడా మహిళ సారదులే కావడం మరో విశేషం. 15వ వార్డుకు చెందిన గోప సుజాత-చిన్న రమేష్ ఈ మున్సిపల్ ఎన్నికల్లో తమ ప్రత్యర్థి బిఆర్ఎస్ అభ్యర్థి పై 78 ఓట్ల మెజారిటీతో విజయ దంక మోగించి మున్సిపాలిటీలో కౌన్సిలర్ గా అడుగుపెట్టారు. తన భర్త చిన్న రమేష్ 25ఏండ్ల నుండి పార్టీలో పలువురు నాయకులతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందాడు. అయితే గతంలో ఒకసారి చిన్న రమేష్ కు వార్డు మెంబర్ గా పోటీ చేసే అవకాశం వచ్చినప్పటికి ఇప్పుడున్న ప్రత్యర్థి నూనె శ్రీకర్ పై 06ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. మరోమారు ఎంపిటిసి గా అవకాశం వచ్చినప్పటికి పార్టీలో వున్న బడా నాయకుల ఆజ్ఞమేరకు ఇతరులకు త్యాగం చేయడం జరిగింది. అయితే మరో మారు వార్డు సభ్యుడిగా నామినేషన్ వేద్దామనుకునేసరికి అప్పుడున్న ప్రత్యర్థి నాయకులు ఓటర్ లిస్టులో తన ఓటును గల్లంతు చేశారు. దీంతో నిరాశ చెందిన చిన్న రమేష్ అవకాశం కోసం గత 20 ఏళ్ల నుండి ఎదురుచూస్తూనే ఉన్నాడు. అయితే జీవితంలో ఒక్కసారైనా మున్సిపాలిటీలో అవకాశం వస్తే గెలిచి అడుగుపెట్టాలనేది తన కోరిక అని మిత్రులతో అనేవాడు. అవకాశం కోసం ఎదురుచూడగా 15వ వార్డు రిజర్వేషన్ బిసి జనరల్ మహిళా రావడంతో తన భార్య సుజాతను పోటీలో ఉంచారు. అదృష్టవశాత్తు తాను గెలవడంతో తన 20ఏళ్ల కళ తన సతీమణి సుజాత రూపంలో నెరవేరిందని సంతోషం వ్యక్తం చేస్తు,సంబరాల్లో మునిగితేలాడు.

# రాజేంద్రనగర్ లక్ష్మిగూడలో చదరపు గజం రూ.51 వేలు

- హౌసింగ్ బోర్డు ఒపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన
- హాట్ కేకుల్లా అమ్ముడైన 14 ప్లాట్లు
- హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల ఆదాయం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్,ఫిబ్రవరి18 : రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మిగూడలోని హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన లభించింది. ఇక్కడి 14 ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు ఈ నెల 2 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. కాగా బుధవారం నాడు నిర్వహించిన వేలం పాటలో 49 మంది కొనుగోలుదారులు పాల్గొనగా ప్లాట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. ఈ భూముల చదరపు గజానికి రూ. 32 వేల ను కనీస ధరగా నిర్ధారించగా, వేలం పాటలో గరిష్టంగా చదరపు గజం రూ.51 వేలకు కొనుగోలు చేశారని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 14 ప్లాట్ల విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల మేర ఆదాయం వచ్చిందని ఆయన వివరించారు. హోసింగ్ బోర్డు సౌత్ డివిజన్ ఎగ్జుక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించిన ఈ భూముల విక్రయాల్లో అతి తక్కువగా చదరపు గజానికి రూ.36 వేల ధర పలకగా, సగటున చదరపు గజం భూమి రూ. 44,285 ధర పలికింది.

# గ్రీన్ ఎనర్జితోనే విప్లవం

మొదటిపేజీ తరువాయి

2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్యం÷-ర అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్

ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఏకానమిగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోందని తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8? లేదా దాదాపు 25? గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. దేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.. ఓఆర్ఆర్, ట్రిప్ ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న క్రమంలో వనరుల పెరుగుదలలో ప్రధాన భాగం గ్రీన్‌గా ఉండాలని తన సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ÷ాతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్‌లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఇవిల స్వీకరణ పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలోనే ఇవి తయారీ కోసం సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణహితంగా మార్చే దిశగా 2 లక్షలకుపైగా ఆటోరిక్షాలను రీట్రోఫిట్ చేస్తుండగా, 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరాన్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు

- ఆన్‌లైన్ ద్వారా నమోదు ప్రక్రియ ప్రారంభం
- స్పెషల్ కమిషనర్ ప్రయాంక వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి18: రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు. సమాచారశాఖ వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆ÷-లనైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ పక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో ఈ నెంబర్ 9154170881కు కార్యాలయం పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలో సంప్రదించవచ్చునని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి

కోర్టు సిబ్బంది త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దాంతో కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ బాంబు కాల్ రావడంతో.. న్యాయవాదులు, కక్షిదారులను కోర్టు ప్రాంగణం నుంచి పోలీసులు బయటకు పంపేశారు. అలాగే ఈ కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కోర్టులో ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఈ ఫోన్ కాల్ ఆకతాయి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు అనంతపురం కోర్టుకూ ఇదే తరహా ఫోన్ కాల్ వచ్చింది. ఇక తెలంగాణలో పలు కోర్టులకు ఈ-మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు అందాయి. ఆ జాబితాలో నాంపల్లి కోర్టు సైతం ఉంది. మధ్యాహ్నం 12.05 గంటలకు కోర్టుల్లో బాంబు పేలుతుందంటూ ఈ మెయిల్‌లో అగంతకులు పేర్కొన్నారు. దాంతో కోర్టులోని సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అలాగే కరీంనగర్ కోర్టులో సైతం తనిఖీలు కొనసాగుతున్నాయి. గతంలో సైతం ఇదే తరహాలో కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే మళ్లీ అలాగే బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. దాంతో కోర్టుల్లో బాంబు, డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి.

## రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

మొదటిపేజీ తరువాయి

రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై ప్రధాన దృష్టి సారించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2047 రైసింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి అత్యంత కీలకం కానుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. హ్యామ్ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర వ్యాప్తంగా అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నాం. ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశాం..అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.. హైదరాబాద్-విజయవాడ (ఎన్హెచ్ 65) 8లేన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని మరోసారి కోరతా..తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు...ఇది పూర్తయితే హైదరాబాద్ నుండి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్ర సహకారం అందించే ప్రాజెక్టుల్లో వేగం పెంచాలని కేంద్ర మంత్రులను కలుస్తానని కోమటిరెడ్డి తెలిపారు.

## ధరణి దోపిడిపై ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి

,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లిలో కొనసాగిన బంద్

మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా పోలీసు సిబ్బందిపై దాడి చేశారని బాల్క సుమన్‌పై కేసు నమోదుచేశారు. ఈ నేపథ్యంలో బాల్క సుమన్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు ఆయన ఇంటి ముందు చేరుకున్నారు. ఈ విషయం తెలిసి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు అక్కడకు చేరుకున్నాయి. దీంతో బాల్క సుమన్ ఇంటి ముందు ఉద్రిక్తత నెలకొంది



# ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన భూపాలపల్లి ఎమ్మెల్యే

(ప్రజాలక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)

భూపాలపల్లి, ఫిబ్రవరి 18:జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం ఎంపేడు గ్రామం నుండి జమ్మికుంట వరకు వయా వావిలాల మీదుగా నడిచే ఆర్టీసీ బస్సు సర్వీసును బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభంతో ఎంపేడు, వావిలాల, పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం కానుంది. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు మరియు సాధారణ ప్రజలకు జమ్మికుంటకు వెళ్లడం సౌకర్యవంతంగా మారనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రవాణా సౌకర్యాల మెరుగుదల ముఖ్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం జిఎంను కలిసిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం నాయకులు

## ఏరియా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, ఫిబ్రవరి 18: భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఏరియాలో పలు కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకు బుధవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజును కలిసి ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ లు చర్చించారు. వీకేఓసీ ఉపరితల గనిలో ఉత్పత్తి ప్రారంభించి స్థానిక కార్మికులతో ఖాళీలను సర్దుబాటు చేయాలని, ఏరియా వర్క్ షాప్ లో క్లర్క్ ల కొరత ఉన్నందున కార్మికులకు రావలసిన ఇంక్రిమెంట్ లు, ప్రమోషన్ లు, పరిపాలన సంబంధిత పనులలో జాప్యం జరుగుతున్నదని, అందువల్ల వెంటనే వర్క్ షాప్ లో క్లర్క్ ల ఖాళీలను నియమించాలని తెలిపారు. అదేవిధంగా కార్మికవాడ గౌతంపూర్ లోని స్విమ్మింగ్ పూల్ మెయింటెనెన్స్, స్విమ్మింగ్ కోచ్ కొరకు సిబ్బందిని కేటాయించాలని కోరారు. సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిఎం త్వరితగతన సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సీపీఐ పార్టీ నూతనంగా ఎన్నికైన 18వ డివిజన్ కార్పొరేటర్ కంచర్ల హిమశ్రీని జిఎం షాలెం రాజుకు పరిచయం చేసిన ఏఐటీయూసీ నాయకులు నూతనంగా ఎన్నికైన కంచర్ల హిమాశ్రీకి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, బ్రాంచ్ ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు మధు కృష్ణ, సౌజన్య, సిపిఐ పార్టీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జేములయ్య, సిపిఐ నాయకులు పాటి మోహన్, మండల రాజు, కోటి, శివ సుదర్శన్, మన్నెంపల్లి యశ్వంత్‌లు పాల్గొన్నారు.



# లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

(ప్రజాలక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)

భూపాలపల్లి, ఫిబ్రవరి 18:రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా జరిగిన పూజలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు-పద్మ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్, జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, సంబంధిత శాఖ అధికారులు, నాయినేని సంపత్ రావు దంపతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుతోజ్ కిష్టయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 21న ఉచిత అయుర్వేద వైద్య శిబిరం

## సింగరేణి భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి

(భూపాలపల్లి ప్రత్యేక ప్రతినిధి)



భూపాలపల్లి, ఫిబ్రవరి 18:సింగరేణి సేవా సమితి భూపాలపల్లి ఏరియా ఆద్వర్యంలో డా.విశ్వనాధ మహర్షి, ఆయుర్వేద స్పెషలిస్టు నేతృత్వంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంను ఈనెల 21 న స్థానిక కృష్ణ కాలనీలోని సి.ఈ .ఆర్ క్లబ్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా అధికార ప్రతినిధి ఎస్. శ్యాంసుందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులకు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం ఈ వైద్య శిభిరము ఉచితముగా నిర్వహించనున్నారని పూర్తి వివరాలకు డా.విశ్వనాధ మహర్షి, అయుర్వేద స్పెషలిస్టు సెల్ నెం: 9849574706ను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.





# మోడీ--బీజేపీ పాలనలో కార్మిక వర్గం తీవ్రమైన దోపిడీకి గురవుతోంది

## - 4 లేబర్ కోడ్స్ రద్దు వరకు దేశవ్యాప్తంగా పోరాటాలు.

## - ఐఎన్టీయూసీ 21వ త్రైవార్షిక మహాసభలో రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టిన జనక్ ప్రసాద్.

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18: కేంద్రంలోని మోడీ-బీజేపీ పాలనలో కార్మిక వర్గం తీవ్రమైన దోపిడీకి గురవుతోందని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ జనక్ ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని వీఎస్టీ యూనియన్ ఆఫీస్‌లో బుధవారం నిర్వహించిన ఏపీ అండ్ తెలంగాణ స్టేట్ బ్రాంచ్ ఐఎన్టీయూసీ 21వ త్రైవార్షిక ప్రతినిధుల మహాసభలో జనక్ ప్రసాద్ పాల్గొని రాజకీయ తీర్మానం (పొలిటికల్ రిజల్యూషన్)ను ప్రవేశపెట్టారు.

ఈ సందర్భంగా ఆయన ముందుగా ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డా.జి.సంజీవ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్మికులకు రక్షణ కల్పించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా ఉద్యోగ భద్రత, వేతన హక్కులు, యూనియన్ హక్కులు తీవ్రంగా బలహీనపడ్డాయని విమర్శించారు. 300 మందిలోపు కార్మికులు ఉన్న సంస్థల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా తొలగింపులకు అవకాశం కల్పించడం, కాంట్రాక్టు విధానం, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్‌ను ప్రోత్సహించడం వల్ల శాశ్వత ఉద్యోగాలు కనుమరుగవుతున్నాయని పేర్కొన్నారు. కనీస వేతనం నిర్ణయంలో రాష్ట్రాల పాత్రను తగ్గించడం, ఓవర్‌టైమ్ నిబంధనలను సడలించడం, కార్మిక సంఘాల నమోదు ప్రక్రియను కఠినతరం చేయడం వంటి చర్యలు కార్మికులను సంఘటితం కాకుండా చేయాలనే కుట్రగా అభివర్ణించారు. ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డా.జి.సంజీవ రెడ్డి నాయకత్వంలో ఈ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ పూర్తిగా రద్దయ్యే వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు, సమ్మెలు, మహా ర్యాలీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అలాగే గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ. పథకాన్ని కేంద్ర ప్రభుత్వం క్రమంగా బలహీనపరుస్తోందని, బడ్జెట్ కోతలు, పనిదినాల తగ్గింపు, వేతనాల ఆలస్యం వల్ల గ్రామీణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పని డిమాండ్ చేసిన 15 రోజుల్లో ఉపాధి ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి చెల్లించే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని, కనీసం 200 రోజుల ఉపాధి కల్పించాలని, వ్యవసాయ అనుబంధ పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ పనులను విస్తరించాలని డిమాండ్ చేశారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఏ. వేతనాలను రాష్ట్ర కనీస వేతనాలకు అనుసంధానం చేసి సకాలంలో చెల్లించాలని కోరారు. మోడీ--ట్రంప్ ట్రేడ్ ఒప్పందాల వల్ల రైతులు, కార్మికులు, చిన్న ఉత్పత్తిదారులపై ప్రతికూల ప్రభావం పడుతోందని, దిగుమతుల పెరుగుదలతో దేశీయ పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడి ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని ఆయన అన్నారు. కార్మికులు-రైతులు-ఉద్యోగులు ఐక్యంగా పోరాడితేనే రాజ్యాంగబద్ధ హక్కులను కాపాడుకోగలమని, ఇందుకు ఐఎన్టీయూసీ దేశవ్యాప్తంగా సంయుక్త పోరాటాలకు సిద్ధంగా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలు రంగాల కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు శుభవార్త

## ఇకపై ఎన్నికల డ్యూటీని ‘ఆన్ డ్యూటీ’గా పరిగణన

(ప్రజాలక్ష్యం ప్రత్యేక ప్రతినిధి)

భూపాలపల్లి, ఫిబ్రవరి 18:సింగరేణి సంస్థలో పనిచేస్తూ పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల విధులకు హాజరయ్యే ఎన్‌సిడబ్ల్యుఏ ఉద్యోగులకు యాజమాన్యం గుడ్ న్యూస్ అందించింది. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగుల ప్రయోజనాలను పరిరక్షించే ఉద్దేశంతో పర్సనల్ విభాగం బుధవారం కీలక సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సర్క్యులర్ ప్రకారం, ఇప్పటివరకు ఎన్నికల విధులకు వెళ్లే ఉద్యోగులకు మస్టర్ బుకింగ్‌లో నమోదు చేస్తున్న “స్పెషల్ లీవ్ (ఎలక్షన్ డ్యూటీ)” స్థానంలో ఇకపై నేరుగా “ఎలక్షన్ డ్యూటీ”గా (కోడ్ నం.8021) నమోదు చేయనున్నారు. అలాగే ఎన్నికల విధి నిర్వహించిన రోజును ‘అక్చువల్ అటెండెన్స్’గా పరిగణిస్తారు. దీని వల్ల అటెండెన్స్ ఆధారిత స్పెషల్ ఇన్సెంటివ్‌లు, పీఎల్‌ఆర్, బోనస్‌ల అర్హతకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల విధిలో ఉన్న రోజులను సాధారణ పని దినాలుగానే పరిగణించి, ఆర్జిత సెలవుల (ఈఎల్) లెక్కింపులో మస్టర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. అలాగే ఎన్నికల విధుల కోసం ప్రభుత్వం చెల్లించే గౌరవ వేతనం లేదా టీఏ, సింగరేణి నిబంధనల ప్రకారం రావాల్సిన టీఏ కంటే తక్కువగా ఉంటే, ఆ వ్యత్యాస మొత్తాన్ని కంపెని చెల్లించనుంది. అయితే ఎన్నికల విధి మధ్యలో వచ్చే ప్లేడేకు సంబంధించి ఎటువంటి అదనపు అలవెన్స్ లేదా కాంపెన్సేటరీ రెస్ట్ మంజూరు చేయబోమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో ఎన్నికల విధుల్లో పాల్గొనే వేలాది మంది సింగరేణి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఐఎన్టీయూసీ ఒత్తిడివల్లే సర్క్యులర్ -- ఐఎన్టీయూసీ:**

సింగరేణి సంస్థలో పనిచేస్తూ పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల విధులకు హాజరయ్యే ఎన్‌సిడబ్ల్యుఏ ఉద్యోగులను ‘ఆన్ డ్యూటీ” పరిగణించాలని సింగరేణి ప్రాతినిధ్య సంఘంగా తాము సింగరేణి యాజమాన్యంపై చేసిన ఒత్తిడి వల్లే బుధవారం సర్క్యులర్ విడుదల అయినట్లు ఐఎన్టీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కేంద్ర జనరల్ సెక్రటరీ పసునూటి రాజేందర్, భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ భేతెల్లి మధూకర్ రెడ్డి, బ్రాంచి నాయకులు హుస్సేన్ తెలిపారు. ఈ సర్క్యులర్ కోసం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నిరంతరం కృషి చేశాడని, ఈ విషయంపై బుధవారం హైదరాబాద్ లోని సింగరేణి కార్యాలయంలో ఉన్నతాధికారులపై జనక్ ప్రసాద్ ఒత్తిడి చేయడం వల్లే యాజమాన్యం హుటా హుటిన ఉత్తర్వులు జారీ చేసినట్లు వారు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టీయూసీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ఈ విషయాన్ని ఉద్యోగులు గమనించాలని వారు కోరారు.

# ఎల్ఐసీ భవన నిర్మాణానికి భూమి కేటాయింపునకు కృషి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సూర్యాపేట, ఫిబ్రవరి 18: ఎల్ఐసీ ఏజెంట్ల సంక్షేమానికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాబు వెంకటరత్నం అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో ఎల్ఐసీ భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించే విధంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని, వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరిలు హామీ ఇచ్చారు. కోదాడలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ల సమైఖ్య భవనం (లియాఫీ) 8వ వార్షికోత్సవం, అలాగే ఎల్ఐసీ కార్యాలయం ప్రారంభించి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కోదాడ లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు వీరస్వామి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా కోదాడ ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న ఎల్ఐసి కార్యాలయానికి సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి స్థలం కేటాయించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం లియాఫీ డివిజన్ అధ్యక్షులు పి.రామస్వామి మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థ అభివృద్ధిలో ఏజెంట్లు వెన్నెముకలా పనిచేస్తున్నారని, అయితే వారి సమస్యల పట్ల యాజమాన్యం సరైన రీతిలో స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెంట్ల సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కోదాడ లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి, డివిజన్ సెక్రటరీ సునీల్ కుమార్, కోశాధికారి రమణారెడ్డి, జోనల్ లీడర్ కొప్పోజు సూర్యనారాయణ, సెక్రటరీ మల్లేష్, కోశాధికారి వీరయ్య, బ్రాంచ్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఏబిఎం రాము, బోళ్ళ వీరారెడ్డి, ఎస్ ఎస్ శ్రీను.పోతుగంటి వెంకటాద్రి, డివో సైదా,సైదులు, విజయశంకర్, కన్నయ్య పాల్గొన్నారు.

# 22వ వార్డు కౌన్సిలర్ ను సన్మానించిన గౌడ సంఘం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



భూపాలపల్లి, ఫిబ్రవరి 18:భూపాలపల్లి మున్సిపాలిటీలో 22వ వార్డు కౌన్సిలర్ గా బుర్ర రమాదేవి-సదానందం గౌడ్ ల ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గౌడ సంఘం నేతలు బుధవారం పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, కంకటి రాజవీర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి, ఏరుకొండ సంపత్ గౌడ్, కొండపాక సాంబయ్య గౌడ్, చిత్రంజన్ గౌడ్, తడుక సుధాకర్ గౌడ్, మామిండ్ల శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి రవి గౌడ్ ప్రెస్, గడ్డం సదానందం గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, నాగపురి సమ్మయ్య గౌడ్, గౌని ఎల్లగౌడ్, బుర్ర ప్రాబాకర్ గౌడ్, బుర్ర రాజయ్యగౌడ్, బుర్ర అనిల్ గౌడ్, బొల్లపల్లి జగన్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గండి చిరంజీవి గౌడ్, కె.వి అశోక్ గౌడ్, చిర్ర రమేష్ గౌడ్, జక్కి దేవేందర్ గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి వెంకట స్వామి గౌడ్, కునూరి బిక్షపతి గౌడ్, తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్, గుండెబోయిన దేవేందర్ గౌడ్ ఏరుకొండ ప్రకాష్ గౌడ్, ఏరుకొండ విజేందర్ గౌడ్ తదితరులు గౌడ సంఘం తరఫున పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com